ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

16.7.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 41 | పేజీలు : 17 Pages : 17 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana






02

## నర్స్ నిమిషకు భారీ ఊరట

యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం

ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా



## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్లు

- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- ఇక్కడి పరిశ్రమలతో తెలంగాణకు గుర్తింపు
- 2047 నాటికి 3 ట్రిలియన డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జూలై 15:** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో సీఎం పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ, ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33

మిగతా 2 లో



వివరాలు 6వ పేజీలో

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా



03



## రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎం భట్టికి బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

02

## వెల్కమ్ శుభాంశు



- భారతీయ వ్యోమగామి సేఫ్‌ల్యాండింగ్
- అంతరిక్ష ప్రయాణం విజయవంతం
- శుభాంశుకు శుభాకాంక్షల వర్షం
- అభినందనలు తెలిపిన సీఎం

02

## తెలంగాణకు అన్యాయం జరగదు



- బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
- కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

03



02

## మరో భర్త హంతకురాలు పట్టివేత

ప్రియుడితో కలసి భర్త హత్య

## రెచ్చిపోయిన ఆకతాయిలు

03

478 మంది ఆకతాయిలను పట్టుకున్న షీ టీమ్స్

## బోధన్ మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు

షకీల్ పిటిషన్‌ను కొట్టేసిన ఉన్నత న్యాయస్థానం

03



## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

- మార్నింగ్ వాక్ చేస్తున్న సీపీఐ నేతపై కాల్పులు
- కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి
- పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

02

## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో షోరూమ్ ప్రారంభం
- పాల్గొన్న సీఎం ఫడ్నవీస్

04

టెస్లా కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు.



# నర్స్ నిమిషకు భారీ ఊరట

**న్యూఢిల్లీ, జూలై 15:** యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు– సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకా ఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న చర్యలకారణంగా ఉరిని యెమెన్ పాలకులు వాయిదా వేశారు. దీంతో బ్లడ్ మనీ చర్చలకు మరోమారు అవకాశం ఏర్పడింది.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

**సీపీఐ నేత చందునాయక్ అక్కడికక్కడే మృతి**



**హైదరాబాద్, జూలై 15:** హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళు తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

# మరో భర్త హంతకురాలు పట్టివేత





**ప్రియుడితో కలసి భర్త హత్య**

**యాదాద్రి భువనగిరి, జూలై 15:** సినీ ఫక్కీలో తన భర్తను హత్య చేయించిన భార్య చివరకు పోలీసులకు చిక్కారు. ప్రియుడితో కలసి భర్తను హత్యచేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. కానీ పోలీసుల కళ్లుగప్పలేక పోవడంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె ప్రియుడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మరో నిందితుడు రామలింగస్వామి పరారీలో ఉండగా.. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన కేసు వివరాలను డీసీపీ అక్షాంశ్ యాదవ్ వెల్లడించారు. ఇటీవల ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన స్వామి (38) హత్యకు గురయ్యాడు. భార్య స్వాతి తన ప్రియుడు సాయికుమార్, సోదరుడు మహేశ్‌తో కలిసి భర్తను చంపించింది. బైక్‌పై వెళ్తున్న స్వామిని కారుతో ఢీకొట్టించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించింది. స్వాతిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా హత్య విషయం బయటపడింది. స్వాతి, సాయికుమార్, మహేశ్‌పై పోలీసులు హత్యానేరం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి 3 ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామిక వేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అంతకు ముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30



ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నాం సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

# వెల్కమ్ శుభాంశు శుక్లా

**వాషింగ్టన్, జులై 15:** భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం అంతరిక్ష ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసిం. 18 రోజుల గగనయాత్ర అనంతరం వారు భూమికి సురక్షితంగా తిరిగొచ్చారు. శుభాంశుతో పాటు ఇతర ముగ్గురు వ్యోమగాములు కూడా ఈ ప్రయాణంలో పాల్గొన్నారు. బృందం ప్రయాణించిన వ్యోమనౌక అమెరికాలోని కాలిఫోర్నియా సమీప సముద్రంలో సురక్షితంగా ల్యాండైం. భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3:01కి వారు భూమిని తాకారు. భూమికి చేరుకున్న వెంటనే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఏడురోజుల క్వారంటైన్‌కు తరలించారు.

**జూన్ 25 నుంచి పరిశోధనలు**

ఈ అంతరిక్షయాత్ర జూన్ 25న ప్రారంభమైం. ఈ సమయంలో శుభాంశు శుక్లా బృందం అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిం. శాస్త్రీయ పరిశోధనల విషయంలో శుభాంశు సరికొత్త రికార్డులు నెలకొల్పారు. 60కిపైగా ప్రయోగాల్లో ఆయన నేరుగా పాల్గొన్నారు. ఈ గగనయాత్ర మొత్తం 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్టు సమాచారం. అంతరిక్షంలో ఉన్న 18 రోజుల్లో వారు మొత్తం 230 సూర్యోదయాలను చూశారు. ఇది వారి మిషన్‌కు ప్రత్యేకతనిచ్చింది. ఈ పరిశోధనలు భవిష్యత్తు అంతరిక్ష మిషన్‌లకు దారిదీపంగా నిలుస్తాయని నిపుణులు పేర్కొన్నారు.

**శుభాంశుకు శుభాకాంక్షల వర్షం**

శుభాంశు శుక్లా విజయవంతంగా భూమికి చేరిన అనంతరం, దేశవ్యాప్తంగా శుభాకాంక్షల వర్షం కురుస్తోంది. భారత అంతరిక్ష రంగంలో మరో మైలురాయిగా ఈ ప్రయాణాన్ని పరిగణిస్తున్నారు. శుభాంశు చేసిన సేవ భారత అంతరిక్ష విజ్ఞానానికి



గర్వకారణమని వ్యాఖ్యానిస్తున్నారు.

**సీఎం అభినందనలు**

అంతరిక్షంలో సాహసోపేతమైన, చారిత్రాత్మక మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని భూమికి సురక్షితంగా తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడం భారత అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. శుభాంశు ప్రదర్శించిన ధైర్యం, అంకితభావం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తారని అభినందించారు. పైలట్ శుభాంశు భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని, దేశానికి మరింత సేవ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు.

# రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

**డిప్యూటీ సీఎం భట్టికి బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు**



**హైదరాబాద్, జూలై 15:** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ– సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీ–ల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా మంగలశారం బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

# అసెంబ్లీ ఆవరణలో ఆషాఢ బోనాలు



**హైదరాబాద్, జూలై 15: శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.**

# కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

**విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్**

**హైదరాబాద్, జూలై 15 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళ వారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధించిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభించినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు– పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# నల్గొండను నంబర్ వన్‌గా నిలపాలి

### ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక

### మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి

### నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, జూలై 15:** నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధిపై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ-,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు.. హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు అన్యాయం జరగదు

- బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
- కేంద్ర హోంమంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జూలై 15:** తెలంగాణకు కేందప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిల్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేందప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు




### గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

**హైదరాబాద్, జూలై 15:** తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే-టె-డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

# బిసిల్లో ముస్లింలకు చోటు తగదు

### దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి

**కరీంనగర్, జూలై 15:** తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

# శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సూల్ జనరల్ భేటీ

**హైదరాబాద్, జూలై 15:** బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది స్టేట్ మార్క్ లామీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ - ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సహా ఇరుపక్షాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, వివిధ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. టీ-జీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన నిథమ్ డైరెక్టర్



**హైదరాబాద్, జూలై 15 :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ నిథమ్ డైరెక్టర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వెంకట రమణ. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా అనుభవం జోడింపు

### ఇస్రో సంస్థ వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై15:** యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చారు. 18 రోజుల పాటు ఆయన అంతరిక్షంలో గడిపారు. దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో స్పందించింది. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనదని హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే.. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. భారత అంతరిక్ష కార్యక్రమాల్లో ఇది కీలకం కానుంది. ఈ క్రమంలో చేపడుతున్న పరీక్షలు విజయవంతం అవుతున్నాయి. ఈ గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. గగన్‌యాన్ యాత్రను 2027 తొలి త్రైమాసికంలో చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడించారు.రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.

# 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు




**హైదరాబాద్, జూలై 15:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను హిమాయత్‌నగర్‌లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎఐడిఎస్ఓ నేత నితీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు-,కార్పొరేటు- విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ-చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

# బోనాలు, మొహర్రంలలో రెచ్చిపోయిన ఆకతాయిలు

### 478 మంది ఆకతాయిలను పట్టుకున్న షీ టీమ్స్



**హైదరాబాద్, జూలై 15:** పండుగల సందడి మాటున జేబుదొంగలు ఆకతాయిలు తెగ రెచ్చిపోతుంటారు.. ఇటీవల హైదరాబాద్ లో మొహరం, బోనాల పండుగపూట ఆకతాయిలు రెచ్చిపోయారు. ఉత్సవాల సమయంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కొందరు పోకిరీలె షీ టీమ్స్ కి రెడ్ హ్యాండెడ్ దొరికిపోయారు. మొహరం, బోనాల పండుగ సీజన్ లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 478 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు- తెలిపారు షీ టీమ్స్ అధికారులు. వీరిలో ఎక్కువ మంది మైనర్లు, వృద్ధులే ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న 478 మందిలో 386 మంది మేజర్లు, 92 మంది మైనర్లు ఉన్నట్లు- తెలిపారు. వీరిలో 288 మందిని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశామని తెలిపారు. మిగిలినవారిలో ఐదురు మందికి జరిమానా విధించి, ఒకరికి జైలు శిక్ష విధించిందని తెలిపారు అధికారులు.

# బోధన్ మాజీ ఎమ్మెల్యేకు హైకోర్టులో చుక్కెదురు

### షకీల్ పిటిషన్‌ను కొట్టేసిన ఉన్నత న్యాయస్థానం



**హైదరాబాద్, జూలై 15:** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని షకీల్ వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. షకీల్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన తరఫున న్యాయవాది అన్నారు. అయితే, ఈ కేసులో అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రజాభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో షకీల్ కుమారుడు సాహిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా.. సాహిల్‌ను కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని షకీల్‌పై కూడా కేసు నమోదైంది.




# బీసీ రిజర్వేషన్లు.. స్థానిక సమరం!

బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నినాదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస్ దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్‌కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మెంత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో షోరూమ్ ప్రారంభం
- పాల్గొన్న సీఎం ఫడ్నవీస్



**ముంబై, జూలై 15:** టెస్లా కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15 లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై'ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయ రహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

- జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్
- బనకచర్లపై ఏపీ ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జటిలం




**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 15:** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ.. కంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఏపీ మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజల వివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఏపీ సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డితో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# స్త్రీజనోద్ధరణ పోరాట యోధురాలు

## నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి

**హైదరాబాద్, జూలై 15:** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్ళుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి



భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 16 జూలై 2025 హైదరాబాద్








# కోరుట్లలో కత్తుల కల్చర్!

**కోరుట్ల..** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఓ చారిత్రక పట్టణం.! ఒకప్పుడు కాగితపు పరిశ్రమకు కేంద్రం. ఆధ్యాత్మిక ఆలయాలకు నెలవు.. గడి బురుజుల రాచరికం.. విలక్షణ రాజకీయాలకు పెట్టింది పేరుగా కీర్తించబడ్డ కోరుట్ల ఇప్పుడు.. 'కత్తిపోట్లకు'.. 'హత్యా-రాజకీయాలకు'.. బెదిరింపులు.. బ్లాక్ మెయిలింగ్ లకు.. సిద్ధాంతాలు.. నైతిక విలువలు పతనమై 'స్వార్థపూరిత-జీవనశైలి'కి నెలవైంది.! క్రమంగా కోరుట్లలో 'కత్తుల కల్చర్' వేళ్లూనుకుంటోంది.!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

## మంటగలుస్తున్న 'మానవత్వపు' ఆనవాళ్లు
## విచ్చలవిడిగా 'దారుణ' రాజకీయాలు
## పడగవిప్పిన 'రియల్-సిండికేట్ల' పాపాలు
## పతనమైన 'చారిత్రక-నైతిక' విలువలు
## ఆధ్యాత్మిక పట్టణం 'దారితప్పుతున్న' వైనం

### విలువలకు పాతరేసిన 'మూడు పొయిరాల్లు'

మరోవైపు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన 'పొయిరాళ్లవంటి'.. (పొలిటికల్-పోలీస్-ప్రెస్) వారు కూడా 'నైతిక విలువ'లకు పాతరేశారని సామాన్యులు గులుక్కుంటున్నారు. పట్టణ నడిబొడ్డునున్న భూముల నుంచి మొదలుకొని..పట్టణ శివారులోని పంట పొలాల్లో కూడా తిష్టవేసి వెంచర్లు వేసి భూములకు ఇబ్బడిముబ్బడిగా విలువలను పెంచేయడం వల్ల కూడా వివాదాలు పెరిగాయంటున్నారు. కొందరు ఈ భూవివాదాలను సంపాదనా మార్గంగా చేసుకున్నారన్న వాదనలూ ఉన్నాయి. 'కొందరు విలేకర్లు'.. మున్సిపల్ కౌన్సిలర్ స్థాయి వ్యక్తులు సిండికేట్ గా ఏర్పడి, పోలీసుల సహకారంతో వివాదాలు పరిష్కారం చేయడం జరుగుతూ వస్తున్నదన్నది కాదనలేని నిజం.

### ఉలుకూపలుకు లేని విద్యావంతులు

ఇంకోవైపు విద్యార్థి సంఘాల పని తగ్గడంతో విద్యార్థులు చదువుల కొరకు నగరాల బాట పట్టి విలాసాలకు బానిసలవడంతో 'జీవన విలువలు' తగ్గిపోయాయి.రాజకీయ రంగం అధికార సాధన ఒక్కటే పరమావధిగా మార్చుకున్నది. సమాజ గమనాన్ని 'దారిలో పెట్టడం' తమ పనికాదు అనే ధోరణి ప్రబలి, రాజకీయ రంగం తన భాధ్యత మరిచిందని బల్లగుద్ది మరీ చెప్పొచ్చు. దూర తీరాలకు వెళుతున్న విద్యార్థుల ప్రవర్తనపై ఎవ్వరి అజమాయిషీ లేకుండా పోయింది.సంపాదనలో మునిగిన తల్లి దండ్రులు కూడా పిల్లల పట్ల బాధ్యత మరిచిపోయారనే చెప్పాలి. తల్లిదండ్రులు పిల్లలకు అడిగినంత డబ్బులు పంపి గొప్పలకు పోయె ధోరణి ప్రబలింది. నైతిక విలువలకు,జీవన విలువలకు ప్రాధాన్యత లేకుండా పోయింది. సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు సరిద్దాల్సిన విద్యావంతులు..మేధావులు కూడా ఎక్కడికక్కడే మిన్నకుండి పోవుడుకూడా విశృంఖలతకు దారితీసిందంటున్నారు.

### అభివృద్ధి కొలమానం కానేకాదు

అభివృద్ధి అంటే ప్రభుత్వ పథకాలు అమలు చేయడం మాత్రమే కాదు.. సమాజంలో ఒక ఉపాధ్యాయుని పాత్ర పోషించడం రాజకీయ నాయకత్వ విధి. ఇప్పటికైనా కోరుట్ల లోని పెద్దలు, నాయకులు ఈ విషయం పట్ల శ్రద్ధ చూపాలి.అశాంతి,అరాచకం రాజ్యమేలకుండా చూడాల్సిన బాధ్యత వారిదే.! ఊకదంపుడు ఉపన్యాసాలు..ఉత్తుత్తి సన్మానాలు.. ఎవరికి వారే మేం ఫలానా అని వీర్రవీగుతున్న తత్వం కూడా సమాజం ఎటుమాకేం అన్న సందేశం సర్వత్రా పాకిపోయింది.ఆ పూట గడిస్తే చాలు..నా జేబు నిండితే చాలు అని చూస్తూ పక్కనుంచి వెళ్లిపోతున్నవారెందరో.? ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయ నాయకులు ప్రశాంత సమాజాన్ని అందిస్తే చాలు.కోరుట్ల పేరును పునః స్థాపించే బాధ్యత అందరిదీ అని నోరుండి మాట్లాడలేని జనాలు అభిప్రాయపడుతున్నారు. విలువలు లేని ఊరు, సమాజం, దేశం నాశనమవుతుంది.. **కోరుట్లను నాశనం కానివ్వ వద్దని.. ప్రశాంత కోరుట్ల గా, విలువలతో కూడిన పాత కోరుట్ల గా మళ్లీ కోరుట్లను పునరుజ్జీవింప చెయ్యాలంటూ స్వార్థపూరిత జీవనశైలికి అలవాటు పడేలా బెదిరింపుల రాజకీయాలకు ఇకనైనా తెరదించాలని కోరుట్ల వాసులు కోరుకుంటున్నారు.!!**

### కత్తుల కల్చర్!

'కోరుట్ల' ఈ మధ్య వరుస హత్యలతో వార్తల్లో నిలుస్తోంది.! తాజాగా ఐదేళ్ల చిన్నారి పాప 'హితీక్ష'ను సొంత పిన్నినే 'కిరాతకం'గా కత్తితో మెడకోసి..కట్టర్ తో కత్తిరించి.. కర్కశంగా చంపేసిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. అలా ఒక్కసారి వెనక్కి తిరిగి మననం చేసుకుంటే.. కొత్త బస్టాండ్ సమీపంలో మాదాపూర్ కాలనీకి చెందిన యువకులు అర్ధరాత్రి కత్తులతో దాడులు చేసుకున్నారు.ఇలా రవీంద్ర రోడ్ లో ఓ వ్యక్తిని కత్తితో విచక్షణా రహితంగా దాడి చేయగా..అతను చికిత్స పొందుతూ కరీంనగర్లో మృతిచెందారు. అదే క్రమంలో కొత్త బస్టాండ్ దగ్గర ఓ షాపు ముందు దుకాణం ముస్లిం యువకుడు తల్వార్‌తో హల్చల్ సృష్టించి ఒకరిని పొడిచి భయభ్రాంతులకు గురిచేశారు.. ఇంట్లోనే అయ్యప్ప గుట్టపై ఒకరు కత్తి పోట్లకు గురయ్యారు.ఇట్లనే అర్బన్ కాలనీలో నివాసముండే జగిత్యాల వాసులు గల్ఫ్ నుంచి వచ్చిన భర్తపై భార్య కత్తితో దాడి చేసింది. ఈక్రమంలో ఇంకొకరు బాత్రూమ్ విషయంలో రాంనగర్ ప్రాంతంలో కత్తులతో దాడులు చేసుకున్నారు.ఇవన్నీ వరుసగా జరుగుతున్న నేపథ్యంలోనే అయిలాపూర్ రోడ్‌లో 'మంచోడు' అనే యువకుడు అర్ధరాత్రి సమయంలో 'దారుణ హత్య'కు గురయ్యాడు. ఇలా ప్రతీ నెలా ఏదోక చోట 'కత్తులతో దాడులు' చేసుకుంటూనే ఉన్నారు.ఇందులో కొన్ని 'పాత కక్షల'ను మనసులో పెట్టుకొని హతమార్చేందుకు పక్కా ప్లానింగ్ తో హతమారుస్తోంటే.. మరికొన్ని 'క్షణికావేశం'లో కత్తులతో పొడుచుకున్న ఘటనలుగా పేర్కొనవచ్చు.!

### రియల్ పంజా..

అంతకు ముందు ఒక కౌన్సిలర్ భర్త..ఆ వెంటనే ఒక యువతిహత్య.. అప్పు ఇచ్చిన వ్యక్తి హత్య..వ్యక్తిగత కక్షలతో ఇంకో వ్యక్తి హత్య.. రియల్ వ్యాపారి హత్య..రాజకీయ నాయకులపై హత్యాయత్నాలతో 'రియల్ పంజా' తెరవెనుక కుట్రలతో పకడ్బందీగా పంజా విసురుతోంది.! కత్తుల ప్లానింగ్ కు ముందు బెదిరింపులు..భౌతిక దాడులతో కోరుట్ల లో ఒకరకమైన అశాంతి వాతావరణం రాజ్యమేలుతోంది.!

### మంచికి మారుపేరు

ఒకప్పుడు కోరుట్ల మంచికి మారుపేరు. మర్యాదకు పుట్టినిల్లు. కష్టపడి పైకి వచ్చిన కుటుంబాలు. చదువులతో సంస్కారం పుణికిపుచ్చుకున్న ఊరు.వ్యాపార లక్షణాలతో..పొదుపు గుణాలతో ఇంటిని దిద్దుకున్న 'మంచి మనుషులు..' ఉద్యోగం కొరకు వచ్చిన వారు కోరుట్ల నుండి వెళ్లి పోవడానికి బాధ పడేవారు.అనుబంధాలకు నిలయంగా ఉండేది. అటువంటి కోరుట్ల తన పేరును క్రమంగా కోల్పోతోంది.!

### రాజకీయ క్రీ-'నీడ'లో మకిలీ

సైద్ధాంతిక విలువలను తుంగలో తొక్కిన స్వార్థపరులు తెరపైకి వచ్చి తమదైన శైలిలో పావులు కదుపుతూ కోరుట్ల నాశనానికి పునాదులు వేసినట్టుగా ప్రచారం జరుగుతోంది. రాజకీయంగా తెలుగు దేశం పార్టీ ప్రభావం తగ్గి, కాంగ్రెస్ ప్రభావం మొదలైన తర్వాత యువత లో విచ్చల విడితనం మొగ్గ తొడిగింది. కే.శే. జువ్వాడి రత్నాకర్ రావు రెండవసారి గెలిచిన తర్వాత, ఆయన మంత్రిగా పనిచేసిన కాలంలో కోరుట్లలో కుక్కమూతి పిందెల్లాంటి 'ఛోటా- మోటా' నాయకులు చెలరేగిపోయారు. వారికి పోలీసులు కూడా 'సలాం' కొట్టే పరిస్థితి వచ్చింది.అక్రమ భూ-దందాలు, భూ- పంచాయతీలు,భూ- కబ్జాలు చేయడం మొదలయ్యింది.! అధికార అండ దండలతో పోలీసుల సహకారం తో అక్రమ కార్యకలాపాలు ఒక 'రాజకీయ కార్యక్రమం'గా మారిపోయిందని ముచ్చటించుకుంటున్నారు. ఆ తర్వాత వచ్చిన 'ఉద్యమపార్టీ' ముసుగులో పదేళ్లపాటు అధికార నీడలో 'ఆడింది ఆట-పాడింది పాట'గా మారింది.



### చీకటి నేతల స్క్రిప్ట్ ప్రకారమే..!?

'ఆ-కొందరి' అండాదండల పుణ్యాన కొందరు విచ్చలవిడిగా 'ఫైనాన్షియర్ల అవతారాలు'..'రియల్ మాఫియా డాన్'లుగా అవతరించారని బాధితులు బహిరంగంగానే వాపోతున్న విషయం కోరుట్లెరిగిన సత్యం. గతంలో భూమి విషయాల్లో దాడులు, హత్యాయత్నాలు, హత్యలు కూడా జరిగాయి. చనిపోయిన ఒక కౌన్సిలర్ ఇలాంటి 'చిల్లర మూక'లకు కేంద్ర బిందువుగా మారాడని స్థానికంగా ముచ్చటించుకుంటారు. పాపం.. తెరవెనుక ఏం జరుగుతుందో సరిగ్గా బయటపడలేదుగానీ..ఎదుగుతున్న సమయంలో.. ఎదరుదెబ్బ తగిలి తన ఉనికినే కోల్పోయాడు.ఈ హత్యోదంతం 'రాజకీయ పరంగా' సంచలనమే సృష్టించింది. ఏది మంచిదో.. ఏది చెడ్డదో.. అనే విచక్షణ నశించింది. అరాచకం హీరోయిజం గా చలామణి అయ్యింది. ఈ అనైతికతను అటు అధికార రాజకీయ నాయకత్వం, ఇటు పోలీసులు ప్రోత్సహించిన వైనం కోరుట్ల లో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే అంటున్నారు. ఈ మధ్య కోరుట్లలో జరిగిన వరుస హత్యలు ఈ మానసిక స్థితికి కొలమానంగా చెప్పుకోవచ్చు.!



### 40-50 ఏళ్ల కిందటి సిద్ధాంతాలు ఏవీ.?

1980 దశకంలో ఏబీవీపి, రాడికల్ విద్యార్థి సంఘం కార్యకలాపాలతో రెండు దశాబ్దాలపాటు కోరుట్ల విద్యార్థి యువజన లోకం విలువలతో బతికింది.ఈ విద్యార్థి యువజన ఉద్యమాలు అప్పటివరకు ఉన్న 'రౌడీ'ల ప్రభావాన్ని కాలరాచాయి.సిద్ధాంతాలు ఏవైనా రెండు దశాబ్దాల పాటు విద్యార్థి లోకం విలువలతో బతికిందని చెప్పొచ్చు.!



ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఉచిత మోతె బిందు శస్త్ర చికిత్సలు




**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం స్థానిక పద్మశాలి భవనం లో ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 224 మంది వ్యక్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 54 మంది మోతె బిందు Cataract సమస్యతో బాధపడుతున్నవారిగా గుర్తించబడి, ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా తరలించబడ్డారు.ప్రతీ ఒక్కరికి సుమారు ₹20,000 విలువ చేసే IOL (Intraocular Lens సర్జరీలు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల తరఫున పూర్తిగా ఉచితంగా చేయించబడతాయి . శస్త్ర చికిత్స అనంతరం వీరిని జూలై 17 ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురానున్నారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి,కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్ ,Ln Guntuka Chandra Prakash (Second Vice District Governor గుంటుక సురేష్ బాబు(రీజియన్ చైర్మన్) PRC లు ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, పోతని ప్రవీణ్,PZC% మంచాల జగన్,కూందారపు మహేంధర్, నరేందర్, గుణాకర్ రెడ్డి, పడాల నారాయణ గౌడ్, వనపర్తి చంద్రం,గుంటుక మహేష్,గాజంగి నాగభూషణం, మండలోజు రవీంధర్, వేంకట్రాములు, kg క్రిష్ణ,రాజేంద్రప్రసాద్, కల్లెం గంగా రెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, రాజశేఖర్, పుప్పాల ప్రభాకర్, భూంరెడ్డి మరియుడాక్టర్ కట్కం జగదీశ్వర్ పాల్గొన్నారు.ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం మరియు అవసరమైన వైద్య సేవలను చేరవెయ్యడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు శ్రీ కొమ్ముల జీవన్ రెడ్డి గారు తెలిపారు.

# స్నేహితుల ఆర్థిక సహాయం



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన కండ్ల భూమయ్య కొంత కాలం క్రితం అనారోగ్యానికి గురై ఈ నెల 11 న మరణించారు. ఈ విషయం తెలుసుకున్న భూమయ్య కొడుకు రంజిత్ స్నేహితులు 2006-07 పదవ తరగతి స్నేహితులు కలిసి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని భూమయ్య కొడుకు రంజిత్ కి అందించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ స్నేహమంటే ఆనందంగా, ఉత్సాహం గా గడిపే సమయంలో ప్రేమ చూపించటం కాదు కష్టాల్లో, బాధల్లో ఉన్నపుడు వారి వెన్నంటే ఉండి భరోసా కల్పించటం అన్నారు. ఈ కార్యక్రమం లో విజయ్, శ్రావణ్, గంగాధర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాల వేడుక



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో మంగళవారం గ్రామదేవత పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఏడాది గ్రామదేవత పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అలంకరించి బోనం కొండలను తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా ఈ ఊరేగింపు పోచమ్మ గుడి వద్దకు చేరుకుంది. బ్యాండు, డోలు వాయిద్యాలు, శివశక్తుల పూనకాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. అనంతరం బోనం కుండలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు నైవేద్యాలు సమర్పించారు. వేడుకల సందర్భంగా పోచమ్మ గుడిని రంగురంగుల విద్యుత్ బల్బులు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారి మూల విగ్రహాన్ని శోభాయ మానంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కొప్పుల పెళ్లి రోజు



**నేటి సాక్షి (రియాజ్) :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ - స్నేహలత దంపతుల పెళ్లి రోజును మంగళవారం ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకుల ఆద్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి అనంతరం సంజీవని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. కొప్పుల దంపతులు ప్రజా జీవితంలో నిండు నూరేండ్లు ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళ నేతలు ఆవుల లత, కాంపెల్లి అపర్ణ, కాల్వ శిరీష, ఒళ్లల విజయలక్ష్మి, కుశనపెల్లి రాజమణి, మార్క సంధ్య, వనిత, విజయ, రేణుకా, మర్రి మమత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 15 :** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం జీన్గరాలలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 38 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, డ్రైనేజీలు, అంగన్ వాడి భవనం, మహిళా భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయకసాగర్ ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి :** వినాయకసాగర్ లో మూడు కోట్ల ముప్పయ్ లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్యాలు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. 2021లో స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు 17.95 లక్షలతో టాయిలెట్స్ ను నిర్మించగా అవి మంగళవారం నుంచి అందుబాటు లోకి వచ్చాయి. అలాగే వాకర్స్ కోసం ఆప్కాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటను ప్రారంభించారు. వినాయక సాగర్ ను సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో పెండింగ్ లో పెట్టిన ప్రాజెక్టలను ఒక్కొక్క టిగా ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తోందని ఆయన చెప్పారు. వందలాది మంది వాకర్స్ వినాయక సాగర్ లో వాకింగ్ వస్తుండటంతో వారికి టాయిలెట్స్ లేకపోవడం తో ఎంతో ఇబ్బంది పడ్డారని నేటితో ఆ సమస్య పరిష్కార మైందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డిలు కార్పోరేషన్ ను అప్పుల కుప్పగా మార్చారని ఆయన ఆరోపించారు. కార్పోరేషన్ పై నూటయాభై కోట్ల అప్పు తండ్రికొడుకులు రుద్దిపోతే సగం మొత్తం ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. తిరుపతిన అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. కాగా వినాయకసాగర్ లో అధునాతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ తిరుపతి వాసులకు అందుబాటు లోకి వచ్చిందని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. చిల్డ్రన్, అడల్ట్ పూల్ ఏరియాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 25 కి 21మీటర్ల పొడవు, ఆరు అడుగుల లోతు నుంచి 15 అడుగుల లోతుతో అధునాతన ఫిల్టరేషన్ తో స్విమ్మింగ్ పూల్ నిర్మించినట్లు ఆయన తెలిపారు. 20 రోజుల్లో స్విమ్మింగ్ పూల్ నిర్వహణ టెండర్ పిలవడంతోపాటు ప్రొఫెసనల్ కోచ్ ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. వినాయకసాగర్ లో రోజు రెండు వేల మంది వాకర్స్ వాకింగ్ వస్తారని వారి దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. మరో ఇరవై రోజుల్లో గ్లో గార్డన్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై అసహనంవ్యక్తం చేసిన మాజీ మంత్రి

- ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యమా?
- అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మామిడిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నుంచి స్పందన లేక పోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, పనులు నత్తనడకన సాగితే ఎలా సాగుతుంది? బాధ్యతగల వైఖరిని ప్రదర్శించాలి,” అంటూ అధికారులను ఆమె హెచ్చరించారు. డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా, ఎస్ఎన్‌డీపీ నాలా వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. నాణ్యతకు లోటు పడకుండా, వేగంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిఈ వెంకన్న, ఏ ఈ హరీష్, ఏవో అరుణ, డిపిఓకిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు వినయ్ సంపత్, రాకేష్, కళ్యాణ్, ఎస్సై యాదగిరి, మేనేజర్ నాగేశ్వరరావుతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలతో నిరసన

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 15 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆదివారం జరిగిన తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ విచక్షణారహితంగా జాగృతి అనుచరులు మీడియా మిత్రులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రాజకీయ ప్రోత్బలంతో ఇటువంటి దాడులకు పాల్పడితే మును ముందు చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు వెంటనే ప్రభుత్వం స్పందించి దాడి చేసిన జాగృతి అనుచరుల పై కఠిన శిక్షలు విధించవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పల్లవి వెంకన్న. ఆంజనేయులు, కడారి శ్రీనివాస్, అహ్మద్ పాషా, ఫయాజ్. నసీర్, రహేమాన్ ఫారోక్, పట్టాన్,తీన్మార్ మల్లన్న టీం జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గ నిరంజన్ మండల అధ్యక్షుడు గాడిపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# బాలికతో అసభ్యకర ప్రవర్తన

## యువకుడికి 4 ఏళ్ల జైలుశిక్ష.. ● రూ.9500ల జరిమాన



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన నిందితుడు కుంచెపు వేణు (26) అనే వ్యక్తికి ఫాస్ట్ జడ్జి రత్నప్రభావతి 4 ఏళ్ల జైలుశిక్ష..రూ.9500 జరిమానా కూడా విధించారు. నిందితుడు వేణు ఓ మైనర్ బాలికను బైక్ పై ఎక్కించుకొని ఊరు చివరకు తీసుకువెళ్లి.. అసభ్యంగా ప్రవర్తించడమే గాక.. ఆమె మెడలో ఉన్న బంగారు చైనును కూడా ఎత్తుకొని వెళ్లిన ఘటనలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై 2019 సంవత్సరంలో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో అప్పటి కోరుట్ల ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కోర్టు కానిస్టేబుల్ హరీష్ సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు తమ వాదన వినిపించారు.సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి నిందితుడు కుంచెపు వేణుపై నేరం రుజువు కావడంతో 4 సంవత్సరాల జైలు శిక్ష మరియు 9500 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

## కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర



**ఆసిఫాబాద్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మం త్రి హర్ష మల్హోత్ర అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, అదనపు ఎస్పీ చిత్తరంజన్, కేంద్ర మంత్రి వ్యక్తిగత కార్యదర్శి భరత్‌తో కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కోట్లా రూపాయలు ఖర్చు చేస్తున్నామని, నిర్ణీత సమయంలో పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో అమలు చేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించిందని, ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాకు ఎంపికైందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం ప్రకారం ప్రతి ఆస్పిరేషనల్ జిల్లాలో నీతి అయోగ్ ద్వారా గిరిజనులకు మౌలిక వసతులు కల్పన కొరకు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రతి ఆస్పిరేషనల్ ప్రాంతంలో కేంద్ర మంత్రులు పర్యటించి అమలు చేస్తున్న పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధానమంత్రి జన్ మం పథకంలో భాగంగా పివిటిజి గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతులు, ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, వైద్య సేవలు, సామాజిక భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జల్ మిషన్ క్రింద శుద్ధమైన త్రాగునీటిని అంస్తున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అర్హులైన వారందరికీ 100 రోజులు పనిని కల్పించాలని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలని, ప్రధానమంత్రి సమ్మన్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారులకి ఫలాలు అంంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్, క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టాలని, పోషణ్ అభియాన్ క్రింద గర్భిణులు, బాలింతలు, బరువు, ఎత్తు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి పోషక విలువలు కగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. స్వచ్ఛ అంగన్ వాడి కేంద్రాలలో మౌక వసతులు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం వైద్యులు, నర్సులు, సిబ్బంది ఖాళీలు లేకుండా భక్తి చేయాలని, అర్హులైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ క్రింద పి.వి.టి.జి. లు 3 వేల 500 కుటుంబాలకు అందరికీ నివాస గృహాలు నిర్మించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న కేంద్రమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ మిషన్ కింద నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి రీడింగ్ గదులు, లైబ్రరీ గ, మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులను గ్రంథాలయంలో కృస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలతో కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జనకాపూర్ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇండ్ల భవనాన్ని పరిశీంచి లబ్ధిదారులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అర్హులైన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అంంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని తుంప్లె గ్రామంలో జాతీయ జెండా మిషన్ క్రింద అందిస్తున్న శుద్ధ నీటి ట్యాంకును పరిశీంచారు. గ్రామంలోని ఇగురపు లక్ష్మి ఇంటిని సందర్శించి శుద్ధ జలం అందుతున్న వివరాలను యజమానితో మాట్లాడి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో మావోల లొంగుబాటు

**పెద్దపల్లి,జూలై15:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఇద్దరు నేతలు పోలీసులకు లొంగిపోయారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈ వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒకరు తెలంగాణ రాష్ట్ర కమిటీ- సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న కాగా, మరొకరు బస్తర్ ఏరియా కమిటీ- కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అంకూభాయ్. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటూ అజ్ఞాత జీవితం గడిపారు. ముఖ్యంగా లచ్చన్న మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలోని పారుపల్లి గ్రామానికి చెందినవారు. పార్టీ లోపలున్న అనేక విభేదాలు, ఆరోగ్య సమస్యలు, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒడిదుడుకుల జీవితాన్ని




కొనసాగించడం కష్టంగా మారటంతో ఈ నేతలు రహస్య అజెండాను విడిచి ప్రభుత్వానికి లొంగిపోయినట్లు- తెలుస్తోంది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరఫున లచ్చన్నకు రూ.20 లక్షలు, అంకూభాయ్‌కు రూ.5 లక్షలు నగదుగా బహుమతిగా అందజేశారు. వీరి లొంగింపు మావోయిస్టు ఉద్యమానికి మరో తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు. లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం, భద్రతతో పాటు- జీవనోపాధి కల్పనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ విధానాల ప్రకారం ఈ దంపతుల పునర్వాస పక్రియ చేపడతామని తెలిపారు. ఈ లొంగింపు ఘటనతో మావోయిస్టు ఉద్యమ బలహీనపడుతున్న సంకేతాలే తెలుస్తున్నాయి. అటు- పోలీసుల వ్యూహాత్మక చర్యలు, ఇటు- ప్రభుత్వ పునరావాస పథకాలు ప్రభావితం చేస్తున్నట్లు- నిపుణుల అభిప్రాయం.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత హత్య

## అనుమానాస్పద మృతిపై పోలీసుల దర్యాప్తు

**మెదక్, జూలై 15 :** మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానాస్పద రీతిలో మృతిచెందాడు. అతని కుడి భుజం నుంచి రెండు బుల్లెట్లు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపినట్లు తెలుస్తోంది. రియల్ వ్యవహారంలో ఈ ఘటనజరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శవపరీక్ష కోసం అనిల్ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అనిల్ తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు- ప్రకటించారు. పెట్రోలు బంక్ నిర్వహిస్తున్న అనిల్.. సోమవారం రాత్రి మెదక్ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరాడు. ఇదే మండలం చిన్నఘనపూర్ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద కారు అదుపు తప్పి కల్వర్టుకు వాహనం ఢీకొట్టింది. దీంతో కారు



పొలాల్లోకి దూసుకెళ్లింది. అనిల్‌కు తీవ్రగాయాలు కావడంతో అక్కడున్న వారు గమనించి మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. అయితే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా బుల్లెట్ల విషయం వెలుగులోకి వచ్చింది. ప్రత్యర్థులు కారు ఆపి తుపాకీతో కాల్చినట్లు ప్రచారం సాగుతోంది.





# కేంద్ర మంత్రికి సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి మంగళవారం వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్రాకు బిజెపి సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు పార్టీ నాయకులతో కలిసి ఆయనను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెంటూ, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సుచిత్, నాయకులు ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి జర్నలిస్టుల వినతి

**ఆసిఫాబాద్ టౌన్ :** కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి మంగళవారం వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల రైల్వే పాసుల రాయితీ పునరుద్ధించాలని, జర్నలిస్టులకు టోల్ ప్లాజా రుసుము మీనహాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వేణుగోపాల్, సాయికుమార్, వారణాసి శ్రీనివాస్, సదాశివ్ , పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

## భర్తతో పాటు కుటుంబ సభ్యుల అరెస్ట్



**హన్మకొండ,జూలై15:** డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో ఆమె భర్త సృజన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులైన ప్రత్యూష భర్త సృజన్, ఆయన తల్లిదండ్రులు, సృజన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదిలిపెట్టబోనని భర్త తేల్చిచెప్పడంతోనే డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు- కాజీపేట పోలీసులు తెలిపారు. ప్రత్యూష-సృజన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబం హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రైవేటు- ఆస్పత్రి పబ్లిసిటీ- కోసం యాజమాన్యం సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను పిలిపించారు. ఆమెతో సృజన్‌కు ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి కుటుంబాన్ని పట్టించుకోని సృజన్.. భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఇన్‌ఫ్లూయెన్సర్‌ను వదిలిపెట్టలేనని తేల్చి చెప్పాడు. భర్తతోపాటు అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 13న సృజన్, ప్రత్యూష మధ్య గొడవ జరిగింది. వివాహేతర సంబంధాన్ని వదిలేయాలని ఎంత చెప్పినా భర్త తన మాట వినకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష.. అదే రోజు సాయంత్రం గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భార్య ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో సృజన్ కిటికీ నుంచి చూడగా.. ప్రత్యూష ఉరివేసుకోవడం కనిపించింది. వెంటనే తన స్నేహితులకు సమాచారం అందించిన సృజన్.. వారి సాయంతో ప్రత్యూషను ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యూష తల్లి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రత్యూష మరణించడంతో భర్త సృజన్, అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ పోలీసుల కంట కనిపించకుండా తప్పించుకొని తిరిగారు. కాకతీయ వింటేజ్ విల్లాస్ వద్ద పోలీసులు గస్తీ కాస్తున్న విషయం తెలియక మంగళవారం ఉదయం ఆ నలుగురు కారులో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆమె ఒంటిపై గాయాలు ఉన్నాయని, వారే హత్య చేశారని ప్రత్యూష తల్లిదండ్రులు ఆరోపించారు.

# తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

**హైదరాబాద్, జూలై 15 :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం

## ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంఛింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు. త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయని నాగవంశీ చెప్పారు. ఇక విజయ్ దేవరకొండను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తారో కూడా తెలియదని నాగవంశీ అన్నారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోతున్నాయని బాధ పడుతున్నట్లు- చెప్పారు. ఆయన ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.



# హరిహరవీరమల్లు పార్ట్-2 మరింత పవర్‌ఫుల్

## ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ- వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.



# జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు

మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ -టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్ రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాదరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది. ఇది సమాజంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, చట్ట వ్యవస్థపైనా ఓ బలమైన సందేశం ఇస్తుందని అర్థమవుతోంది. ఈ చిత్రంలో దివ్య పిళ్ళై, శృతి రామచంద్రన్, అస్కర్ అలీ, మాధవ్ సురేష్ గోపి, బైజు సంతోష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కాస్మోస్ ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై జె. ఫణీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.



# కుబేర నుంచి శంకరా సాంగ్ విడుదల

జూన్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చి, ప్రేక్షకాదరణ పొందిన సినిమాల్లో 'కుబేర' ఒకటి. నాగార్జున , ధనుష్ , రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ నెల 18 నుంచి ఓటీటీ- 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర బృందం ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్‌లు ఇస్తోంది. ఈ సినిమాలోని సాంగ్స్ ఫుల్ వీడియోలను రిలీజ్ చేస్తోంది. 'నాది నాది నాదే ఈ లోకమంతా' వీడియో సోమవారం విడుదల కాగా.. 'శంకరా' వీడియో సాంగ్ మంగళవారం విడుదలైంది.





# చిత్ర పరిశ్రమపై సెటైరికల్ మూవీ ఫంకీ

విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబో తున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నామని నాగవంశీ తెలిపాడు. ఫంకీలో ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నారు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మ-రోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
16 జూలై 2025


# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యం- తపస్



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 15 :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యత్వ నమోదు ప్రక్రియ మరికల్ మండలంలో అధ్యక్షుడు సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి శివ శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం కొనసాగింది. మండలంలోని మరికల్ మరియు కన్మనూరు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగింది. ఉపాధ్యాయ సమస్యలైన PRC ప్రకటన, పెండింగ్ డీఏలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, జీవో 317 బాధితుల సమస్యలు పరిష్కరం, తక్షణమే సీప్స్ రద్దు చేసి ఓప్స్ అమలు చేయాలని, నగదు రహిత వైద్య సేవలు (ఎహెస్ సౌకర్యం) కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే మరికల్ మండలంలో గత విద్యా సంవత్సరంలో స్పాస్ , పరస్పర బదిలీలు జరిగిన నేపథ్యంలో చాలా పాఠశాల లో టీచర్ల కొరత ఏర్పడిందని బదిలీల్లో వెళ్లిన టీచర్ల స్థానాల్లో విద్యా వాలంటీర్ లను నియమించి, బడుల్లో టీచర్ల కొరత ను తీర్చాలని తపస్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి సికిందర్, తపస్ మండల గౌరవ అధ్యక్షుడు భాస్కర్ , తపస్ నాయకులు శీల సురేష్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 15 :** ప్రతినిత్యం పది నిమిషాలు ధ్యానం చేయడం వల్ల విద్యార్థులు ఎన్నో లాభాలు పొందవచ్చునని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ధ్యానప్రచారకర్త సత్యనారాయణ రెడ్డి అన్నారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుందని, వారు అన్నారు. మంగళవారం నాడు మరికల్ పట్టణంలోని బాలుర,, బాలికల ఉన్నత పాఠశాలల్లో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో, వెంకట సాయి, భారతి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ధ్యాన శిక్షణ ఇచ్చి ధ్యానం వల్ల పొందే లాభాల గురించి వివరించారు. దినచర్యగా ధ్యానం చేయడం వల్ల నాడి మండల శుద్ధి జరిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వారు అన్నారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పెరుగుతుందని బుద్ధి కుశలత పెంపొందుతుందని వారు అన్నారు. భవిష్యత్తులో వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు అని వారు సూచించారు. ఉపాధ్యాయులు ధ్యానం చేయడం వల్ల నిత్యజీవితంలో ఎదుర్కొనే అనేక ఒత్తిడిల నుంచి బయటపడవచ్చని వారు అన్నారు. జీవితంలో ఆరోగ్యము, ఆనందము, ప్రశాంతత, పొందడానికి ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగరత్న, గీత, శ్రీలత, చెన్నారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, జ్యోతి అమరేందర్, శాంతి ప్రియ, తేజస్విని నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్య జ్ఞానాన్ని ప్రసాదించిన ఓ గొప్ప వెలుగు

## మాజీ సీఎం డా. కామరాజర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు మండల కేంద్రం బస్టాండ్ కూడలిలో భారతరత్న తమిళనాడు మాజీ సీఎం డా. కే. కామరాజర్ 123వ జయంతి వేడుకలను మంగళవారం నాడార్ సంఘస్తులు ఘనంగా నిర్వహించారు. చిత్తూరు జిల్లా నాడార్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాడార్ అధ్యక్షులు ఉదయ సూరియన్, జిల్లా ముఖ్య కార్యదర్శి మునీశ్వరన్, కోశాధికారి సెల్వ కుమార్ ఆధ్వర్యంలో డా. కామరాజర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. పేదలకు అన్నదానం, విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో విద్య అనే వెలుగును నింపి అజ్ఞానాన్ని పారద్రోలిన అనంత జ్ఞాని, మహనీయుడు, స్వాతంత్ర సమరయోధుడు మాజీ సీఎం కామరాజర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాడార్ అధ్యక్షులు ఉదయ సూరియన్ మాట్లాడుతూ.. భారతీయులకు స్వాతంత్రాన్ని తేవడానికి 9 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించారని, తమిళనాడుకు 9 సంవత్సరాలుగా సీఎంగా వ్యవహరించాలని గుర్తు చేశారు. దక్షిణ భారతదేశంలో 9 డ్యామ్ లను నిర్మించిన దూర దృష్టి గల మహా మేధావి, విద్యావేత్త డా. కామరాజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మరీశ్వరి ఉదయ సూరియన్, ఉమ మునీశ్వరన్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేలు రాజన్, ముత్తు మారియప్పన్, వేలుమణి, ఉపాధ్యాయురాలు కళా మంజరి, సుకుమారి, రెడ్డెమ్మ, వరదా రెడ్డి, పుష్పావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.50లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- నెల్లూరు జిల్లా చేజర్ల వద్ద ఘటన
- కారు, మోటారు సైకిల్ స్వాధీనం
- నలుగురు స్మగ్లర్లు అరెస్టు




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో అక్రమ రవాణా కు అనుకూలంగా రీఫర్లు, పలకలు గా మార్చిన ఎర్రచందనం, ఇంకా దూలాలు, దుంగలు కలిపి 192 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారు ఉపయోగించిన కారు, మోటారు సైకిల్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఏల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్, స్థానిక ఎఫ్ బీఓ ఐ జనార్ధన్ తో కలసి సోమవారం నుంచి నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున వీరు కలువాయి ఫారెస్ట్ బీటు పరిధిలో కాకివాయి సమీపంలోని అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ ఒక కారు, ఒక మోటారు సైకిల్ ఉండగా కొంతమంది గుమికూడి ఉన్నారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు వారు పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు నలుగురిని పట్టుకున్నారు వీరిలో ఇద్దరిని తమిళనాడు వాసులుగాను మరో ఇద్దరిని నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తించారు. కారులో లోడ్ చేసిన ఎర్రచందనం తో పాటు సమీపంలో దాచి ఉంచిన వాటితో సహా 192 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 50 లక్షలు గా అంచనా చేశారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా డీఎస్పీలు శ్రీనివాస రెడ్డి, షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# వాసవి మాతకు ఘనంగా పూజలు




**నేటి సాక్షి,నారాయణపేట, జులై 15, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా శాకాంబరి అలంకరణ రూపంలో దర్శనమిస్తున్న శ్రీశ్రీశ్రీ వాసవి మాత ఈ కార్యక్రమంలో మహిళలు సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మరికల్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 15, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం పసుపుల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా లేదా అని ఎస్.వో ను అడిగి తెలుసుకున్నారు. మెనూ బోర్డు చూసి క్రమం తప్పకుండా అమలు చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు కరాటే, ఇతర కల్చరల్ కార్యక్రమాలు ఏమేమి నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఇంకా ఏమేమి వసతి సౌకర్యాలు అవసరమో తెలియజేయాలన్నారు. డీఈవో గోవిందరాజులు, ఇతర విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీఓ కొండన్న, ఎస్.వో తో పాఠశాల వసతి సౌకర్యాలపై అరగంట పాటు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వో విద్యాసాగర్, సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపివో పావని తదితరులు పాల్గొన్నారు.


# అర్ధరాత్రి...వైన్ షాప్ కు కన్నాం




**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 15:** ఈ మధ్య దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. ఇండ్లు, నగల షాపులు, ఏటీఎంలు, బ్యాంకులు, ఇలా దేనిని వదలడం లేదు. దొరికిన కాడికి దోచుకు వెళ్తున్నారు. లేటెస్ట్ గా నల్లబెల్లిలో అర్ధరాత్రి వైన్ షాప్ కు కన్నం వేసి దొంగలు అందిన కాడికి చోరీకి పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో తిరుమల వైన్ షాప్ లో సోమవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. గుర్తుతెలియని దొంగలు వైన్ షాప్ కౌంటర్లో డబ్బులతో పాటు విలువైన మద్యం బాటిల్లు పట్టుకెళ్లారు. వైన్ షాప్ వెంటిలేటర్ కిటికీల కెళ్ళి లోపలికి దూరి కౌంటర్ లోని నగదు డబ్బులు ఎత్తుకెళ్లారు. రాత్రి షాపు మూసే సమయానికి తాళాలు వేసి వెళ్లిపోయామని.. మళ్లీ ఉదయం వచ్చి చూసేసరికి వెంటిలేటర్ కిటికీ పగిలి ఉండడం గమనించిన వైన్ షాప్ సిబ్బంది వెంటనే యజమానికి, పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే పోలీసులు వచ్చి దర్యాప్తు చేస్తామంటూ, దొంగలను పట్టుకుంటామంటు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ తెలిపారు.

# సింగల్ విండో కార్యాలయానికి నిధులు మంజూరు

## ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై.వెంకట్రామరెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 15, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల సింగిల్ విండో కార్యాలయానికి పలు అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ, మూడు లక్షల 16 వేల రూపాయలు చెక్కును అందజేయడం జరిగిందని ధన్వాడ మండల సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి నిధుల ద్వారా కంప్యూటర్స్ సామాగ్రి, పలు అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నట్లు ఆయన వివరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# శుభకార్యానికి హాజరైన కొండ ప్రశాంత్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్రీశైలం చారి సోదరుడు లోకేష్ చారి కుమారుడి పుట్టినరోజు వేడుకల్లో దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి ప్రశాంత్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, ఓ బి సి కార్యవర్గ సభ్యుడు దేవన్నసాగర్, అనిల్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అప్పి, యుగేందర్ రెడ్డి, హరీష్, వెంకటేష్, సీసీ కుంట మండల నాయకుడు రాము, రాచాల రాజు, చిన్న, రఘునాథ్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108అంబులెన్స్ లో ప్రసవం



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 15, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలో అంబులెన్స్ లో మహిళా ప్రసవించిన ఘటన మద్దూరు మండలం చెన్నారెడ్డిపల్లికి చెందిన టి,అనితకు మంగళవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 కి సమాచారం రావడంతో హుటాహుటిన అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చింది ఈఎంటి మహేష్ . పైలెట్ మాణికప్ప సకాలంలో తగిన చర్యలు తీసుకొని తల్లి బిడ్డ క్షేమంగా నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు పరీక్షించిన ఆస్పత్రి డాక్టర్లు బంధువులు సిబ్బందిని అభినందించారు.ం

# ఆషాఢ మాస పూజలు

## అన్నదానానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్



**నేటి సాక్షి, నారాయణపేట,జులై 15, ( ఇమామ్ సాబ్ ) :** ఆషాఢ మాసం మంగళవారం సందర్భంగా నారాయణపేట జిల్లా పళ్ల బుజుర్గ్ జంగిడిగడ్డలోని శ్రీ మాతా పోల్కమ్మదేవి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు చేపట్టి భక్తులకు మహా అన్నదానం చేస్తారు. దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. అన్నదానానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు క్వింటాల్ బియ్యాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అమ్మవారి దేవాలయంలో జరిగిన పూజలకు వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శివరాజ్, ఎం.సంతోష్, నందుకుమార్, మన్నె గోపాల్, నాగురావు, కృష్ణ యాదవ్, అనిల్, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామ శివారులోని చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను అధికారులు పట్టుకున్నారు. రెవెన్యూ, పోలీసులకు అందిన సమాచారంతో నిఘా వేసి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను రాయికల్ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ విషయమై ఎస్ఐ సుధీర్రావును వివరణ కోరగా రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు తెలిపారు. కాగ వస్తాపూర్ చెరువు నుండి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని గ్రామ సీనియర్ లీడర్ బత్తుల మల్లయ్య జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసారు. అధికారులు పూర్తి విచారణ జరుపాలని డిమాండ్ చేసారు.

# బీసీల కుల గణన చేపట్టాలని తహసిల్దార్ కు వినతి

## మండల కన్వీనర్ సామల దేవేందర్



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 15:** బీసీ హక్కుల సాధన సమితి కన్వీనర్ సామల దేవేందర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ఆమోదిస్తూ, దేశవ్యాప్త కులజన గణన 2025 లో చేపట్టాలని కోరుతూ ప్రధానమంత్రికి,తహసిల్దార్ కు మెమోరాండం. తెలంగాణ ప్రభుత్వ అసెంబ్లీ స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని ఏకగ్రీవంగా చేసి గవర్నర్ చేత ఆమోదింపబడి కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని 9 వ షెడ్యూల్ లో చేర్చి తక్షణమే ఆమోదించాలని, అంతే కాకుండా 2025 లోనే దేశవ్యాప్త కుల జనగణన చేపట్టాలనీ ఆ సర్వే ఆధారంగా బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలనీ కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లబెల్లి మండల తహశీల్దార్ ద్వారా ప్రధాన మంత్రికి బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం పంపించడం జరిగింది. 50శాతం రిజర్వేషన్లు మించరాదనీ సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదల పేరుతో 103 వ రాజ్యాంగ సవరణ చేసి తెచ్చిన ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల మాదిరిగానే బీసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీలకు కేంద్ర కేబినెట్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి 20 లక్షల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన క్రింద బీసీలకు దళితులకు పక్క ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే విధానాలను వెంటనే నిలిపివేయాలని కార్మిక ఉద్యోగ వ్యతిరేక లేబర్ కోర్టులను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని రైతాంగానికి మద్దతు ధర ఇవ్వడానికి పార్లమెంట్లో చట్టం తేవాలని ప్రభుత్వ ప్రైవేటు రంగంలో బీసీలకు వారి దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని కోరతూ ప్రధానమంత్రి మోడీకి వె-ంమోరాండం పంపారు. ఈ కార్యక్రమం లో మండల కో కన్వీనర్ లు సామల దేవేందర్, వైనాల మధు, ఎండీ సద్దాం, కడియాల క్రాంతి, బొద్దుల నర్సయ్య, బత్తిని మల్లయ్య, తంగెళ్ళ వేణు తాడెం చంద్రమోహన్,కందుగుల సందీప్,కొత్తగట్టు గణేష్,వైనాల జంపయ్య తదితరులు పాల్గొన్నారు

# కురుమల అభివృద్ధికి సంఘం నాయకులు కృషి చేయాలి

## బండమీది వెంకటయ్య



**నేటి సాక్షి ప్రతినిధి/ శంకర్‌పల్లి :** కురుమల అభివృద్ధికి కురుమ సంఘ నాయకులు కృషి చేయాలని శంకర్‌పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామం లో మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ సమక్షంలో కొండకల్ గ్రామం కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. కొండకల్ గ్రామ కురుమ సంఘ అధ్యక్షుడుగా గుత్తి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా తైదల రవిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా కడమెన అశోక్, కార్య దర్శులుగా గోరీగ శ్రీహరి, చీర విట్టల్, కోశాధికారిగా భానుర్ రాఘవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ... ఈ విధంగా గ్రామ గ్రామాన సంఘం కమిటీలు ఏర్పాటు చేసి కురుమల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, గ్రామ పెద్దలు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి మందిర్ పాఠశాలకు రోటరీ క్లబ్ చేయూత




**నేటి సాక్షి ప్రతినిధి/ శంకర్‌పల్లి :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ సరస్వతి మందిర్ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ మొయినాబాద్ వారు చేయూతనందించారు. ఈ సందర్భంగా మంగళవారం క్లబ్ అధ్యక్షుడు ఓదెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాలకు అదనపు తరగతులను సమకూర్చి క్లబ్ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెసిడెంట్ రాజశేఖర్, సభ్యులు పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు చదివే 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు క్లబ్ తరపున స్కూల్ బ్యాగులను, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఓదెల రాజశేఖర్ మాట్లాడు తూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల తరపున క్లబ్ టీం సభ్యులకు ప్రధానో పాధ్యాయురాలు శిరీష కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో క్లబ్ సెక్రటరీ శివాని తిబ్రేవాలా, శాంతి, రవీందర్ అగర్వాల్, శ్యామ్ పాల్ రెడ్డి, యశ్వంత్ శభాక్, పాఠశాల సమితి కమిటీ అధ్యక్షుడు డా. జయప్రకాష్, బచ్చు రామ్మోహన్, శ్రీపాల్ రెడ్డి, గోపాల్, దండు రాఘవేందర్, మిరియాల విశ్వనాథ్, దిలీప్, మిరియాల శ్రీనివాస్, మోకిల నరసింహారెడ్డి, పురం గోపికృష్ణ, పురం రామకృష్ణ, లింగం, ఉపాధ్యాయులు, సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టమైన చర్యలు

- మహిళల భద్రత షీ టీం భరోసా
- మహిళల భద్రత షీ టీం బాధ్యత
- మహిళల పట్ల తప్పు తప్పుగా ప్రవర్తిస్తే తాటతీస్తాం ఎస్సై శ్యాంసుందర్



**నేటి సాక్షి రిపోర్టర్ చేవెళ్ల :** షాబాద్ మండల్ బోడంపహాడ్ గ్రామ శివారులోని మాజీ సర్పంచ్ యాదిరెడ్డి పొలంలో కలుపుతీస్తున్న మహిళలకు అవగాహన కల్పించిన ఎస్సై శ్యాంసుందర్ బృందం ఈ సందర్భంగా SI శ్యాంసుందర్ మాట్లాడుతూ మహిళ భద్రత రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం అని అన్నారు. ఈ బృందం ముఖ్యంగా మహిళల పట్ల వేధింపులు దాడులను అరికట్టడానికి పనిచేస్తుందని అన్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీ టీం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేయాలనీ అన్నారు. మహిళలకు ఎక్కడ ఆపద ఎదురైన షీ టీం ముందుంటుందని అన్నారు. మహిళలకు బాలికలకు వారి హక్కుల భద్రత గురించి షీ టీం పని చేస్తుందని అని అన్నారు. బేధింపులకు పాల్పడిన వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటుంది అదేవిధంగా కౌన్సిలింగ్ కూడా ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను అనుక్షణం గ్రహిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లు వాడుతూ మంచికంటే చెడుని ఎక్కువ ఆచరించి చెడు దారి పడుతున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్లో వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడదు, అదేవిధంగా ఓటీపీలను ఎవరికి పడితే వాళ్లకు చెప్పకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యాంసుందర్ కానిస్టేబుల్స్ రవీందర్,మల్లేష్, రేష్మా బేగం,వైద్యనాథ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు Q న్యూస్ మురళీ

# మానవత్వాన్ని చాటిన పోలీస్ కానిస్టేబుల్ రాజ్

## అభినందనలు తెలిపిన పోలీస్ సిబ్బంది




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన అసం లక్ష్మణ్ ప్లేట్లెట్ల సంఖ్య 13,000 కి పడిపోవడంతో,అత్యవసరంగా ప్లేట్లెట్లు అవసరమైన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే, క్యూ ఆర్ టి లో పనిచేస్తున కానిస్టేబుల్ రాజ్ కుమార్ ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుతూ ప్లేట్లెట్లు దానం చేశారని తెలిపారు. అత్యవసర సమయంలో స్పందించడమే కాకుండా ప్లేట్లెట్స్ ను దానం చేసిన రాజ్ కుమార్ కు ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మెట్ పల్లి తహసీల్దార్ గా నీత



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** మెట్ పల్లి తహసీల్దార్ గా యం నీత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న కార్యాలయ సమయాల్లో నేరుగా కలవాలని ఆమె తెలిపారు.

# దేవరకద్ర నియోజకవర్గానికి డ్రై పోర్ట్

**టీఎస్ఐఐసి, రెవెన్యూ అధికారులతో కలసి ప్రభుత్వ భూమిని పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్.**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 15 :** దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని అడ్డాకుల మండలం గుడిబండ వద్ద మంగళవారం టి ఎ ఐ ఐ సి (తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్) అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృత నిశ్చయంతో పని చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలను తీసుకొచ్చి ఇక్కడి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇటీవల దేవరకద్ర నియోజకవర్గ కేంద్ర సమీపంలో ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ మరియు దాని అనుబంధ సంస్థల ఏర్పాటుకు సంబంధించి అధికారులు ప్రభుత్వ భూమి పరిశీలించి, వాటి ఏర్పాటుకు సానుకూలత వ్యక్తం చేశారన్నారు. గతంలో దేవరకద్ర నియోజకవర్గం లో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను కోరడం జరిగిందన్నారు.దానికి వారు సానుకూలంగా స్పందించి, డ్రై పోర్ట్ ఏర్పాటుకు భూమిని పరిశీలించడానికి టీఎస్ఐఐసి అధికారులు గుడిబండ గ్రామానికి పంపారన్నారు.నియోజకవర్గంలో 68 కిలో మీటర్లు జాతీయ రహదారి విస్తరించి ఉందని, ఈ గుడిబండ ప్రాంతం జాతీయ రహదారికి అతి సమీపంలో ఉండడం, హైదరాబాద్, కర్నూల్, రాయిచూర్ ప్రాంతాలు మూడు రాష్ట్రాలకు ఈజీ కనెక్టివిటీ ఉందని ఉందన్నారు. డ్రై పోర్ట్ ఏర్పాటుకు సరిపడా ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ ఐ సి అధికారులతో పాటు రెవిన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- **దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు**
- **కోయిల్ సాగర్ ఆయకట్టుకు సాగునీరు విడుదల**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 15 :** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి మంగళవారం ఆయకట్టు పంటలకు కుడి, ఎడమ కాలువల ద్వారా ఎమ్మెల్యేలు సాగునీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు తూములకు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పాలమూరులో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే జిల్లా సస్యశ్యామలంగా ఉందని, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ పాలమూరు జిల్లా లో ఒక్క ఎకరాకు అదనంగా సాగు నీరు ఇవ్వలేదని వారు ఆరోపించారు.కోయిల్ సాగర్ పెండింగ్ పనులు పూర్తి చేసి సంవత్సరంలో అదనంగా 50 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని హరీష్ రావు మాట తప్పారని విమర్శించారు. కనీసం ఐవిఆర్ సెల్ కంపెనీ ద్వారా కాల్వ మరమత్తు పనులు చేయించలేదని, కోయిల్ సాగర్ కు కూత వేట దూరంలో ఉన్న అడివి అజిలాపూర్ గ్రామానికి సాగునీరు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు 32 కోట్ల నిధులు మంజూరు చేసిందని, కోయిల్ సాగర్ కాలువ మరమ్మత్తు, లైనింగ్ పనులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని త్వరలో కాలువల లైనింగ్, మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామన్నారు. మన్యంకొండ, హజిలాపూర్ రిజర్వాయర్ నిర్మాణం సంబంధించి ప్రభుత్వం త్వరలో ఆర్థిక అనుమతులు ఇస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మించి 60 ఏళ్ళు గడుస్తున్న చెక్కుచెదరలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదికే పగుళ్లు వచ్చి కుంగిపోయిందని ఆరోపించారు. . అదేవిధంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద చేపల ఉత్పత్తి కేంద్రం పడావు పడిందని, దానికి సంబంధించి ఇప్పటికే సంబంధిత మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారి దృష్టికి తీసుకువెళ్లామని, ఈ సందర్భంగా చేపల ఉత్పత్తి కేంద్రాన్ని ఆధునికరించడానికి మంత్రిగారు సానుకూలత వ్యక్తం చేశారన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దీవెనలతోనే అధికారంలోకి వచ్చాం

- **దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**
- **గూరకొండలో అభివృద్ధి పనులకు భూమి పూజ**



**నేటి సాక్షి, దేవరకద్ర, జులై 15 :** ప్రజల దీవెనలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు.దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం గూరకొండలో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, బీసీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్ల నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తు న్నామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని (మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా పెంపు)అమలు చేశామన్నారు. అదేవిధంగా రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్‌ను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. సన్న బియ్యం ఇస్తున్నామని, త్వరలో వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ ను చేస్తామన్నారు. రాష్ట్రంలోని మహిళలపై భారం పడకూడని తమ ప్రభుత్వం భావిస్తోందని.. ఇందులో భాగంగానే మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసేలా నిర్ణయాలు తీసుకుంటు న్నామన్నారు. అందులో భాగంగా స్వయం శక్తి మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామని... ఇందిరా మహిళా శక్తి పేరుతో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మహిళాలను లక్షాధికారులుగా, కోటీశ్వరు లుగా చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు. గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ఆదర అభిమానాలు మర్చిపోలేను



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**చంద్రగిరి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేయడమే నా లక్ష్యం... అందులో భాగంగానే ఉస్తికాయల పెంటకు రావడం జరిగింది సమస్యలు లేని పంచాయతీల అభివృద్ధి మా ధ్యేయం : ఎమ్మెల్యే గారు గౌరవ చంద్రబాబునాయుడు గారి సూచనల మేరకు నియోజకవర్గంలోని పంచాయతీలలో ప్రతి గ్రామాన్ని, ప్రతి గడపకు వెళ్ళి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నాం.ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఎనలేని అభివృద్ధిని చేసి చూపుతున్నాం.అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం : ప్రతి పంచాయతీలో మండల నాయకులు ,స్థానిక నాయకులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చడంలో చొరవచూపాలి. గత వైసిపి ప్రభుత్వంలో తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం యర్రావారిపాలెం మండలంలో అభివృద్ధి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత యర్రావారిపాలెం మండలంలో సుమారు 225 కోట్ల 70 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగింది. మండలంలోని మహిళలకు ఉపాధి అవకాశాలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో సుమారు 600 కుట్టు మిషన్లను అందజేయడం జరిగింది. పాడి రైతుల కోసం యర్రావారిపాలెం ు చేయడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే. సుపరిపాలనతొలి అడుగు కార్యక్రమంలో ఉస్తికాయలుపెంటలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలను మరియు యర్రావారిపాలెం మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే. అనంతరం పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. రేషన్ , ఫించను, ఇతర సమస్యలను తరగతన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ



**నేటి సాక్షి,నారాయణపేట , జూలై 15 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మంగళవారం ధన్వాడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సారాధ్యంలో లో వెలిసిన కట్ట మీది శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. కంచుకోట వీధి నుంచి బ్యాండ్ మేళాలతో ఊరేగింపు కార్యక్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బోనాల పండుగలో భక్తులు మొక్కుబళ్లను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు గోవర్ధన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్ మల్లేష్ గౌడ్ దేవరాజు బాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో బేటి పడావో




**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ మండలం ఆలూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. అంకురం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం, లింగ వివక్షత , మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కార) చట్టం – 2013 , మానసిక ఆరోగ్యం, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి, ఋతు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. హక్కులు చట్టాల గురించి వివరించారు. ఫోక్సో, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి, సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలనే విషయాల్లో అవగహన కల్పించారు. 181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు తదితర హెల్ప్ లైన్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విజయ భాస్కర్, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి కేంద్ర బృందం శారద ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థులు, పాల్గొన్నారు.

## గోరింటాకు సంబరాలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో మంగళవారం పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆషాడమాసం గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారి మాధవి, మండల అధ్యక్షుడు ఎనుగందుల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యుడికి సన్మానం



**నేటి సాక్షి, రాయికల్:** ఈ నెల 9న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో రాయికల్ ప్రెస్ క్లబ్(రి) అధ్యక్షుడు నాగిరెడ్డి రఘుపతిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని లిమ్రాగార్డెన్ లో స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టియుడబ్ల్యూజె(ఐజెయు)అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సంపూర్ణచారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు బాసెట్టి హరీష్, సాజిత్ పాషా, నిమిష కవి రాజేష్, పవిత్ర, ఇందూరి నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయాలి

### టీయూసీఐ డిమాండ్




**నేటి సాక్షి, నారాయణపేట, జులై 15, ( ఇమామ్ సాబ్ )** :నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులో అసంపూర్తిగా ఉన్న కోటకొండ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ గారికి తెలంగాణ ప్రగతిశీల ఆటో మరియు మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి,జిల్లా కార్యదర్శి బి. నర్సింహా అధ్యక్షత వహించగా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షు కాశీనాథ్ మాట్లాడుతూ కోయిలకొండ నుండి అపక్ పల్లి వరకు అసంపూర్తిగా ఉన్న కోటకొండ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు . రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ఆటోలు బైకులు, పోవడానికి ఇబ్బందిగా మారి ఉన్నది ఈ రోడ్డు కాంట్రాక్టర్ తన పనిలో భాగంగా పాత రోడ్డును ఏడాది క్రితం ధ్వసం నేటికీ రోడ్డు నిర్మాణం చేయలేదు రోడ్డు గుంతల మాయం అయింది ఈ రోడ్డు పరిస్థితి చూసి ఆర్టీస్ట్ వాళ్లు ఈ ప్రాంతాలకు బస్సులు రద్దు చేయడం జరిగింది, ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు.ఆటో కార్మికులు ఎవరూ కూడా ఆటో ఈ ప్రాంతానికి నడపాలి అంటే వచ్చే డబ్బులు రిపేర్ కు సరిపోవడం లేదని సంపాదించడం లేదు కేవలం పొట్టకూటి కోసమే వాటిని నడుపుతున్నాము అన్నారు ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఆటో కార్మికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో టీయూసీఐ నాయకులు, హాజీమలాంగ్ సాబీర్,రమేష్, నాగప్ప, చంద్రు, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల సాధనకై చలో హైదరాబాద్

### వలుగుమాన్ బలరాం ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షులు
### ఏ ఐ వై ఎస్ పి ఎస్ ఎరుకల ప్రజానీకానికి పిలుపు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి కమిటీ హాల్ లో కరపత్రం ఆవిష్కరణ ఆదివాసి ఎరుకల జాతీ ప్రజలారా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో ఆగస్టు 3న 29వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం, ఎరుకల తెగ ప్రజలు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితమే ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం 15-03- 2024 న జీవో ఎంఎస్ నెంబర్ .5 ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం అని అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘంలో పనిచేసే నాయకత్వం అనేక త్యాగాలు చేశారన్నారు. ఎరుకల తెగ ప్రజలకు సామాజిక రాజకీయ చైతన్యాన్ని కల్పించాలన్నారు.ఎరుకల తెగ ప్రజలకు విద్యా, ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలలో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉ న్నాము అన్నారు.ఎరుకల జాతికి సంస్కృతిక రంగంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఏకలవ్యుని నాంచారమ్మల చరిత్రలను వెలుగులోకి తెచ్చిందన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 1997 ఆగస్టు 3 న ఏర్పడి నేటి వరకు 29 సంవత్సరాలు పూర్తి కావస్తుందన్నారు. ఈ యొక్క 29 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పనిచేసిందన్నారు. 1998 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె పల్లెకు కుర్రు పాదయాత్రను 1000 కిలోమీటర్లు చేసి ఎరుకల జాతికి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకురావడం జరిగినదన్నారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 సంవత్సరం నుంచి ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, హైదరాబాద్ మరియు ౦ంగారెడ్డి జిల్లాలో వేలాది మందితో జిల్లా సదస్సులు బహిరంగ సభలను నిర్వహించి ఎరుకల జాతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం జరిగినదన్నారు. ఎరుకల తెగ ప్రజల జీవనోపాధి వృత్తులను కాపాడుకోవడానికి పోరాటం చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఎరుకల ప్రజలపై జరుగుతున్న అన్ని విధాల దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు.1999 సంవత్సరంలో దేశవాళీ పందులను ప్రభుత్వం చంపివేతకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చి లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని కాపాడడం జరిగింది గద్వాల జోగులాంబ జిల్లా కేంద్రంలో వాల్మీకి కమిటీ హాల్లో తేదీ 15.07.2025న ఆగస్టు మూడున 29వ రాష్ట్ర ఆవిర్భావ సభను నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పలుగుమాను బలరాం ఎరుకల ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పాల్గొని ఎరుకల ప్రజల సమస్యలపై పూర్తిస్థాయి చర్చలు జరిపి జోగులాంబ గద్వాల జిల్లా నుండి వందలాదిగా తరలిరావాలని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాడు సమితి పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు వలుగుమాన్ ఆంజనేయులు ఎరుకల జిల్లా నాయకులు వై రామ్మోహన్ ఎరుకల చిల్మారుతు ఎల్లప్ప ఎరుకల మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు ఎరుకల వై నరసింహా ఎరుకల 13 మండలాల నాయకులు వై భీమన్న వై పరశురాములు పెద్ద రాములు ఎరుకల చిన్న నరసింహులు ఎరుకల కొంకల్ సవారన్న ఎరుకల జనార్ధన్ ఎరుకల జంగిల్ అప్ప ఎరుకల వెంకటేష్ ఎరుకల మణిగిల్ల ఎరుకల తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ ఎస్ఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలి

### అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన
### విద్యార్థి సంఘాల నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈరోజు జిల్లాలోని అన్ని కేజీవీబీలలో ఎస్వోలు ముడుపులు తీసుకొని వాళ్లకు కావాల్సిన వాళ్లకు సీట్లు అమ్ముకుం టున్నారు. లోకల్ వాళ్ళు ఎవరడిగినా సీట్లు లేవని చేతులెత్తేస్తున్నారు. మరి వేరే జిల్లా వాళ్లకు ఎట్లా సీట్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం కేటీ దొడ్డి కేజీబీవీ లో జరిగిన సంఘటన దురదృష్ట కరం దీనికి అంతటి కారణం ఆ కేజీబీవీ ఎస్.ఓ. ఆమె విద్యార్థులను సరిగా పట్టించుకోకపోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. కేజీబీవీ లలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని బయటకు రాకుండా అక్కడ ఉ న్నటువంటి ఎస్వోలు మేనేజ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. విద్యార్థులకు నాన్నమైన భోజనం గాని నాన్నమైన విద్యను గాని వసతులు గాని కల్పించ లేకుండా కప్పిపుచ్చుతున్నారు కొన్ని కేజీబీవీల లో త్రాగడానికి ఫిల్టర్ వాటర్ కూడా లేని పరిస్థితి ఉన్నది. కేజీవీబీల పైన పరివేక్షణ చేయలేనటువంటి అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలి. బిల్డింగ్ మీద నుంచి దూకి కిందపడిన అమ్మాయిని గద్వాల జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చిన సందర్భంగా అక్కడికి విద్యార్థి సంఘాలు చేరుకొని ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఆ ఎస్ ఓ అక్రమంగా తల్లిదండ్రులను బ్లాక్మెయిల్ చేసి మాకు సంబంధం లేదని వారి తల్లిదండ్రుల నుంచి లెటర్ రాయించుకోవడం దుర్మార్గం. మంగళవారం జరిగిన సంఘటనలో ఆ అమ్మాయికి స్పైనల్ కార్డ్ దెబ్బతినిందని ఆర్థోపెటిక్ డాక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వెంటనే హైదరాబాద్కు రిఫర్ చేయడం వల్ల ఆమెను హైదరాబాదు కు హుటాహుటిన తరలించారు.ఆమె వైద్యమునకు అవసరమయ్యే ఖర్చులన్నీ కూడా ప్రభుత్వంమే భరించి ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందిం చాలని విద్యార్థుల సంఘాలు డిమాండ్ చేశారు. వెంటనే ఆమె మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు దానయ్య, యుఎస్ఎఫ్ఐ రంగస్వామి.

## ఆటో కార్మికుల సమస్యలపై తాసిల్దార్ కు వినతి

### భగత్ సింగ్ ఆటో యూనియన్
### అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న




**నేటి సాక్షి,నారాయణపేట, జులై 15, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికుల ఎన్నికల ముందు ప్రతి సంవత్సరంకు 12 వేల రూపాయలు అందిస్తామని ఇంతవరకు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆట కార్మికులకు జీవన ఉపాధి కొరకు యువత నిరుద్యోగులుగా ఉద్యోగాలు లేక జీవన ఉపాధి కొరకు ఆటోలను వివిధ ప్రవేట్ రుణాల ద్వారా తెచ్చుకొని జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నేటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఆటో కార్మికులకు ప్రమాదవశాత్తు 10 లక్షల బీమా పథకం అంగవైకాలానికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని అమలు చేయాలి కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలి పక్కా ఇల్లు మంజూరు చేయాలి అని వివిధ డిమాండ్లతో వినతి పత్రం మండల తాసిల్దార్ సింధుజ కు అందజేశారు.ఈ యొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి అందజేస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆటో కార్మికుల సభ్యులు అందరం కలిసి ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు సంతోష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పూజారి శ్రీరామ్. ఏం ఏ మసూద్.నీరటి ఉషనప్ప.డి రాఘవేందర్. నీరటి ఆంజనేయులు. జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ క్షేత్రం లో దేవానంద నాయుడు జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అబ్బూరు దేవానంద నాయుడు జన్మదిన వేడుకలు మంగళవారం తిరుపతి రూరల్ అక్షయ క్షేత్రం లో ఆయన మేనల్లుడు టిడిపి నాయకులు వసంత నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో ఆప్యాయంగా ఆదరించాలని అన్నారు రామచంద్రాపురం మండలం మాజీ జెడ్పిటిసి మా మేనమామ అబ్బూరు దేవానందం నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు సమక్షంలో మానసిక వికలాంగుల దేవాలయం లాంటి అక్షయ క్షేత్రంలో జన్మదిన వేడుకలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని అదేవిధంగా ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మా మేనమామ దేవానందం నాయుడు జన్మదినాన్ని దివ్యవ్యాంగులు నడుమ జరుపుకోవడం సంతోష్ కరంగా ఉందన్నారు ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో దివ్యాంగులను ఆదరించి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కె. మధుసూదన్ రెడ్డి టిడిపి నాయకులు కొట్టే వేణు నాథ్ రెడ్డి,జగదీష్ చౌదరి ,బాబు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ కేసులకు భయపడేది లేదు



**నేటి సాక్షి, కోటపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చాలని ప్రశ్నించినందుకు బీ ఆర్ ఎస్ నాయకులపై కేసులు పెట్టడంతో సోమవారం రోజున కోటపల్లి మండలానికి చెందిన నాయకులు చెన్నూరు సివిల్ కోర్టులో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు. రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు.

## నిరుపేద విద్యార్థినికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ల్యాప్ టాప్ వితరణ




**నేటి సాక్షి పాలేరు, జూలై 15 :** ఎన్ ఆర్ఐ ఫౌండేషన్ మరోసారి దాతృత్వాన్ని చాటుకుంది. నిరుపేద విద్యార్థినికి చదువుకోసం మంగళవారం ల్యాప్ టాప్ అందజేసింది. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన జడం నవీన కోదాడ కిట్స్ కళాశాల లో బీటెక్ చదువుతోంది. తల్లిదండ్రులు లేకపోవడంతో మేనమామ సహాయం తో విద్యాభ్యాసం కొనసాగిస్తోంది. ఈ విషయాన్ని ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యురాలు, హర్యతండా ప్రధానోపాధ్యాయులు తీర్థాల శ్రీదేవి లెనిన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. లెనిన్, శ్రీదేవిలు సంయుక్తంగా నవీనకు ల్యాప్ ట్యాప్ కొనుగోలు చేసి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కు నవీన, కుర్రి సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బయ్యన బాబురావు, లెనిన్, బండి నాగేశ్వరరావు,శ్రీదేవి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఒకరి మృతి



**నేటి సాక్షి, మెట్ పల్లి :** మెట్ పల్లి మండలం అరపేట శివారులో మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల్లో విద్యుత్ షాక్ తగిలి బయ్యని నవీన్ కుమార్ (28)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల కాంట్రాక్టర్ ఓర్సు ఏడుకొండలు అనే కాంట్రాక్టర్ వద్ద కూలీ పని చేసే బయ్యని నవీన్ కుమార్ అనే అతను రోజు లాగే పైపులు బిగించుటకు వెల్డింగ్ చేస్తుండగా అక్కడ గల బురద మట్టి వలన అతడి కాలు జారి ప్రమాదవశాత్తు అక్కడే కరెంట్ స్విచ్ బోర్డు పై కాలు పడగా కరెంట్ షాక్ తగిలింది. అతన్ని వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్య లోనే చనిపోయాడు అని ఎస్ఐ పేర్కొన్నారు.మృతుని భార్య నాగమణి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా కల్పించాలి
## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్




**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యారంగంపై రాష్ట్ర సర్కార్ చిన్న చూపు చూస్తుందని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా కల్పించాలని, సిఎం వద్దే విద్యాశాఖ ఉన్న సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ లో ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత రవాణా కల్పించాల్సింది పోయి బస్ పాస్ చార్జీలను పెంచడం సిగ్గు చేటని ప్రతి విద్యార్థికి ఆర్టీసీలో ఉచిత రవాణా కల్పించాలని అదేవిధంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయడంతో పాటు విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశల వారీగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, మండల నాయకులు ముల్కల పవన్, నితిన్, గణేష్, రేవత్, ప్రణీత్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీలో 5వేల మంది అన్యమతస్థులున్నారు

## కాంగ్రెస్ మాజీ ఎంపీ
## చింతామోహన్ సంచలన వ్యాఖ్య




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి: టీటీడీలో తిరుమల కొండపై 1000 మంది అన్యమతస్తులు ఉన్నారని బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ చెప్పడంలో లెక్క తప్పని తిరుమల కొండపై 5000 మంది అన్య మతస్తులు ఉన్నారని కాంగ్రెస్ మాజీ ఎంపీ చింతామోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివిధ టీటీడీ అంశాలపై మంగళవారం ఆయన తిరుపతి లోని టీటీడీ ఏడీ బిల్డింగ్ ముందు కాంగ్రెస్ తరపున నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి, టీటీడీ గురించి మాట్లాడేందుకు బండి సంజయ్ ఎవరు? అని ప్రశ్నించారు. తిరుమల కొండకు వస్తున్న భక్తుల మల, మూత్రాలను ప్రతిరోజూ శుభ్రం చేస్తు. పొట్టకూటి కోసం పది, పన్నెండు వేల రూపాయలకు పనిచేస్తు,...ప్రతి ఆదివారం చర్చికి పోతున్న ఆ 5000మంది ఇళ్లల్లో బైబిల్ ఉందని చింతామోహన్ ఆరోపించారు. మల, మూత్రాలను కడిగి శుభ్రం చేస్తున్న 5000 మంది కార్మికులను తీసేసే దమ్ము బండి సంజయ్ కుందా? అని అడిగారు. బిజెపి నాయకులకు వేరే మాటలే లేవా?...ఎప్పుడు చూసినా, అన్యమతం, అన్యమతం అంటూ రచ్చ చేస్తారని వ్యాఖ్యానించారు. కూటికి లేక, ఉద్యోగాలు లేక ప్రజలు చస్తున్నారు.... దాని గురించి పట్టించుకోండి, ఆలోచించండని బీపీ నాయకులకు సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో తిరుమల ఆలయంలో ఒక్క ఎస్సీ ఆఫీసరైన ఉన్నారా? అని తెలిపారు. బీజేపీ పాలనలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చింతామోహన్ విమర్శలు చేశారు. టీటీడీ ఈవో ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. వర్క్ ఫ్రం హెూమ్ లో ఉన్నట్లు ఉందని పేర్కొన్నారు. ఈవో వెంటనే ఆఫీసుకు వచ్చి కూర్చోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. టీటీడీలో పనిచేసే అర్చకులకు ఐదేసి సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని గత సంవత్సర కాలంలో 36 సార్లకు పైగా ఆందోళన చేశామని తెలిపారు. టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అలిపిరి వద్ద అర్చకులకు ఇంటి స్థలాలు ఇవ్వక తప్పదు. ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని, అర్చకులు, శాశ్వత ఉద్యోగులకు ఒక్కొక్కరికి 5 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, ముని శోభ, బాల గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి ప్రాణం తీసిన క్రషర్ కంపెనీ

## భద్రతా లోపాలపై చర్యలు తీసుకోవాలి: ఏఐటీయూసీ బి. దత్తు నాయక్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం,ఎయిర్పోర్ట్ గేటు సమీపంలో ఉన్న కపిల్ చిట్ ఫండ్ సంస్థ ఎదురుగా ఉన్న రాక్ స్టోన్ క్రషర్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడి మృతితో తీవ్ర ఆవేదన నెలకొంది. ఒడిషా రాష్ట్రానికి చెందిన వికాస్ (25) అనే యువకుడు, రంగనాయకుల కాలనీలో నివాసముంటూ, క్రషర్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ, జూలై 14 రాత్రి కంపెనీ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.దత్తు నాయక్ మండిపడి స్పందించారు. కార్మికులకు కనీస భద్రత కల్పించకుండానే, నిబంధనలను పాటించకుండా, వారి ప్రాణాలను గాలికి వదిలేస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ, స్థానిక నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ నైతం పవన్, ఏఐటీయూసీ నాయకులు కె.రాజు, వేణు గౌడ్, పి.దేవేందర్ గౌడ్, భాస్కర్, చంద్రశేఖర్, శ్రీరామ్,అనిల్ తదితరులు పాల్గొని ఆందోళన నిర్వహించారు. ఎస్సై దయాకర్ రెడ్డి మధ్యవర్తిత్వంతో యాజమాన్యం తో జరిగిన చర్చల్లో, మృతుని కుటుంబానికి రూ. 6.50 లక్షల నష్ట పరిహారం, అదనంగా యాక్సిడెంట్ వాహనం ద్వారా ఇన్సూరెన్స్ పరిహారం కూడా అందిస్తా మని హామీ ఇచ్చారు. బి.దత్తు నాయక్ అన్నారు, కార్మికుల రక్షణ నేడు అనవసరం కాదు, అవసరం. సేఫ్టీ లేకుండా ఒక్కరికైనా నష్టం జరిగినా, దానికి బాధ్యత వహించాల్సిన వారు తప్పించుకోలేరు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక

## మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కురుమ సంఘము నూతన కమిటీ ఎన్నిక. కందుకూరు మండల కేంద్రంలో కురుమ సంఘము సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు గా అచ్చన పాండు కురుమ ఆకుల మైలారం, ప్రధాన కార్యదర్శిగా సిద్ధాల శ్రీనివాస్ కురుమ ముచర్ల గార్లని సంఘము సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అచ్చన పాండు మాట్లాడుతూ కురుమ కులస్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తామన్నారు, కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని నీతి నిజాయితీకి మరు పేరు ఉన్న కురుమలని అదే నిబద్ధత తో అన్ని రంగాలలో కురుమలు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ, బండ ఆంజనేయులు కురుమ, ఎగ్గిడి చిన్న ఐలయ్య కురుమ, బక్క మల్లేష్ కురుమ, గౌర ప్రభాకర్ కురుమ, బండ నర్సింహా కురుమ, సరికొండ జగన్ కురుమ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఏకుల మహేందర్ కురుమ,మోటే జంగయ్య కురుమ,ఎమ్మిడి జంగయ్య కురుమ, దొడ్డి కృష్ణ కురుమ,ఏకుల మల్లేష్ కురుమ, దేవయ్య కురుమ, మోటే రమేష్ కురుమ,శేఖర్ కురుమ,నర్సింహా కురుమ, కుమార్ కురుమ,శ్రీరామ్ కురుమ, జగదీష్ కురుమ, సత్యం కురుమ, కృష్ణ కురుమ,మండలం లోని అన్ని గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు పీసరి సతీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## గుండాల శ్రీనివాస్,రేగడి దోసవాడ గ్రామ ఉప సర్పంచ్.



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం ఎర్రవెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ బీజేపీ రాష్ట్ర నాయకుడు,న్యాయవాది మరియు ప్రజాసేవకుడు పీసరి సతీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు రేగడి దోసవాడ గ్రామ ఉప సర్పంచ్ గుండాల శ్రీనివాస్. ఈ సందర్భంగా గుండాల శ్రీనివాస్ మాట్లాడుతూ:-సామాన్య కుటుంబం నుంచి పైకి వచ్చి,నేటి వరకు వందలాది మందికి సేవలందిస్తున్న ప్రజాసేవకుడు సతీష్ రెడ్డి. బీజేపీ నేతగా ప్రజల మన్ననలు పొందుతూ,న్యాయవాదిగా ఎన్నో కేసుల్లో న్యాయం చేయడమే కాకుండా ప్రజలకు మద్దతుగా నిలిచారు. ఆయన సేవా మార్గం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన్ను జన్మదినం సందర్భంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని అన్నారు. జన్మదిన శుభాకాంక్షలతో గుండాల శ్రీనివాస్ ఉప సర్పంచ్,రేగడి దోసవాడ గ్రామం

# పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** బోనాల పండుగ పురస్కరించుకొని మహాలక్ష్మి ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాలు పండుగ సందర్భంగా మహాలక్ష్మి ఆలయం వద్ద మరియు అన్ని దేవాలయాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. దేవాలయాల వద్ద వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మర్రి సహదేవ్,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, ఎండి నిజాం, అశోక్, నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 3000 కిలోల నల్ల బెల్లం, 450 కేజీల పటిక స్వాధీనం

## బెల్లం మాఫియా అంటేబినర్సింహులు పేట టాప్



**నేటి సాక్షి మహబూబాబాద్ నర్సింహులపేట భూక్యా రవినాయక్ జూలై 15 :** మండలంలోని రూ 5 లక్షల విలువైన నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు వరంగల్ స్పెషల్ ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు చంద్రశేఖర్ ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహబూఎక్సైజ్ ఎన్పోర్స్ మెంట్ పోలీసుల సమాచారం మేరకు సోమవారం లక్షల నర్సింహులపేట వంతాడు పుల్ల మండల పరిధిలోని వద్ద ఎన్స్పోర్స్మెంట్ అధికారులు వాహనా లను తనిఖీ చేశారు. అదే సమయంలో హైదరాబాద్ పట్టణానికి చెందిన రమేష్ మండల పరిధిలోని గోల్ తండా తండాకు చెందిన లూనావత్ కోటేష్ మరియు సురేష్ ఇద్దరూ కలిసి హైదరాబాద్ నుంచి అశోక్‌లేలాండ్ వాహనంలో 3000 బ్యాగులలో 30 కిలోల చొప్పున నల్లబెల్లం, 450 కిలోల పటికను తరలిస్తూ పట్టుబడ్డారు. వాహనంతో పాటు, బెల్లం, పటికను స్వాధీనం వారి దగ్గర నుండి ఒక బైకు మూడు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ5 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. వీరిద్దరూ చాలా కాలంగా ఈ దందా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వరరావు ఎక్సేంజ్ ఎస్సై చంద్రశేఖర్ మరియు సురేష్ రమేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# చెరువు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

- గద్దెగూడెంలో చెరువు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..
- పంచాయితీ భవనం ప్రారంభోత్సవం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గద్దె గూడెంలో మంగళవారం జరిగిన ఊర చెరువు మ-రమ్మత్తు పనులకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం లో కూడ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, దేవరకద్ర మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు అర్హులైన వారికి కొత్త తెల్ల కార్డులు మంజూరు చేయడంతోపాటు అప్పటికే ఉన్న తెల్ల కార్డులలో కుటుంబ సభ్యులను చేర్పించే ప్రక్రియ చేపట్టా మన్నారు. ఏక కాలంలో 5లక్షల 6వేల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రాష్ట్ర జనాభాలో 80 శాతంపై చిలుకు జనాభాకు ఒక్కో వ్యక్తికి ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న..దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. నిరుపేదలకు కడుపు నిండేలా 13,000 కోట్లు కేటాయించి, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మన్నారు. అదే సమయంలో సన్న బియ్యం పంపిణీకి సరిపడ ధాన్యం ఉత్పత్తికి ముందెన్నడూ లేని రీతిలో రూ.500 బోనస్ ఇచ్చి సన్నాలను ప్రోత్సహించా మన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ లో బీసీ మహాధర్నా

బీసీల మహా ధర్నాలో పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం, కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ఇందిరా పార్క్, హైదరాబాద్ బీసీ రాజకీయ హక్కుల సాధన కోసం బహుజన గళం వచ్చే స్థానిక సంస్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం బీ.సీ లకు రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పంతో, బీ సీ కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించిన బీసీ మహాధర్నా గంభీరంగా జరిగింది.ప్రతి సభలో బి.సి. రిజర్వేషన్లు ప్రతి బల్లపై పార్లమెంట్ లో బి.సి. చర్చ బీసీ కుల సంఘాల జెఎసి నాయకత్వం ఏక్తా శక్తి భరోసా స్థానిక సంస్థలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఈ ధర్నాలో కేంద్ర బిందువైంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పొరేషన్లు వంటి ప్రతి స్థానిక సంస్థలో బీసీలకు సరైన స్థాయిలో రాజకీయ హక్కు కల్పించాలి. బీ.సీ వర్గాలు ఓటు వేయడానికే పరిమితమవకూడదు పాలనలో భాగస్వామ్యం కలిగి ఉండాలి అనే స్పష్టమైన సందేశం వెలువడింది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు బీ.సీ ల జనాభాకు అనుగుణంగా, కనీసం 42% రిజర్వేషన్లు రాజకీయ, పాలనా వ్యవస్థలో కల్పించాలని డిమాండ్ చేశారు.ఇది ఓ సామాజిక ఉద్యమం కాదు ఇది రాజకీయ సమానత్వం కోసం సాగుతున్న న్యాయ పోరాటం. ఈ కార్యక్రమంలో యువనేత రవీందర్ యాదవ్ , ఏఎంసి మాజీ చేర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ,యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ , మాజీ ఎంపీటీసీ మల్లేష్ , మాజీ సర్పంచ్ శ్రీను , గణేష్ , నరేష్ , దశరథ్, సుభహాన్ , శ్రీశైలం , అరవింద్ , అసిఫ్ , భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదు

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి.



**నేటి సాక్షి, నల్లబెల్లి, జులై 15 :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అధికార దాహంతో మాత్రమే పరిపాలించారు వారి ఆస్తులు పెంచుకోవడానికి పరిపాలించారు కానీ 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏమి చేయని నాయకులు కూడా ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతి కోల్పోయి ఇష్టం వచ్చినట్టు ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు, 18 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిజం కాదా అభివృద్ధి కార్యక్రమాలలో తెలంగాణ మహిళా సోదరీమణులందరికీ ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల కరెంటు బిల్లు ఉచితం.500 కే వంటగ్యాస్ పథకం.22, 500 కోట్ల రైతు రుణమాఫీ. 9500 కోట్ల రైతు భరోసా. సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్.ఇల్లు లేకుండా ఇల్లు కట్టుకునే వారందరికీ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు.60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు. డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలు.పేదవారందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం.5.61 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు. బీసీలకు 42% రిజర్వేషన్.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పథకం. ఈ అభివృద్ధి పథకాలు జరిగింది వాస్తవం కాదా.మీలాగా మీ ప్రభుత్వాలు ఏర్పడిన రోజుల్లో మీ ఆస్తులు ఎన్ని ఇవాళ మీ ఆస్తులు ఎలా ఉన్నాయి అనేది ప్రజలు గమనిస్తున్నారు, మీ పార్టీ నాయకుల లాగా ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడలేదు అలాగే బలహీనవర్గాలకు సంబంధించిన పట్టాదారులను బెదిరించి కూడా పట్టాలు చేయించుకున్న నాయకులు నయీమ్ బ్యాచ్ తో మీ నాయకుల లాగా కుమ్మక్కై ఇతరులను ఎవరిని బెదిరించి బ్రతకలేదు, సివిల్ సప్లై లో మీ నాయకుడు గోనె సంచుల గోల్మాల్ మీద 312 కోట్లు అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంది నిజం కాదా. ఎలక్షన్లు దగ్గర పడుతున్న సమయంలో మీలాగా కండువాలు కప్పుకుంటేనే ఇండ్లు ఇస్తామని దొంగ ప్రోజెడింగ్ తీసుకొచ్చి చూయించి అమాయక ప్రజలను మోసం చేసి ఆఖరికి మీ నాయకులు అక్కడో ఇల్లు ఇక్కడో ఇల్లు కట్టుకున్నట్టు కాదు మా నాయకుల పనితీరు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇవ్వడానికి కూడా మీ పార్టీ కండువాలు కప్పుకున్న వారికే ఇచ్చి. లేనివారి చెక్కులు కాలం పూర్తయ్యే సమయానికి ఇచ్చిన చిల్లర బుద్ధులు మీవి కావా,మీ నాయకులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఏరకంగా దోపిడీ చేసి కోట్ల రూపాయలు దండుకున్నారు అలాగే ఏమి తెలియని అమాయక రైతులపై ఆ దండుకున్న రూపాయలను అప్పులుగా చూయించి బతికే జీవితాలు మీవి కావా..ఇవాళ మీ చిల్లర మనస్తత్వంతో అదే తండాల నాయకులను రెచ్చగొట్టి మా ప్రభుత్వం పై మా పరిపాలనకు విధంగా గ్రామపంచాయతీ నిర్మాణాలు జరగాలని మీ దొంగ బుద్ధుని ప్రజల మీద కు మల్చడం ప్రజలు గమనించి మీకు తగిన గుణపాఠం రాబోయే స్థానిక ఎలక్షన్లో చెప్పి మీ నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్తారు. ఇప్పటికైనా చిల్లర వేషాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాలోతు రమేష్, చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, పూల్ సింగ్, కార్యదర్శులు జిల్లా మునీందర్, రామ్మూర్తి, ఎన్ ఎస్ ఎస్ యు ఐ. నియోజకవర్గ అధ్యక్షులు భేతి భరత్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు, కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బాబు సింగ్, సొసైటీ డైరెక్టర్ బత్తిని మహేష్, మాజీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వేముల సంపత్ రెడ్డి,వెంగల దాస్ రమేష్, జంగిలి మోహన్, అజ్మీర తిరుపతి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

పేట డీస్పీ నల్లపు లింగయ్య



**నేటిసాక్షి,నారాయణపేట, జూలై 15 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డి ఏస్పి ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డి ఏస్ పి మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, రమేష్, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# పాఠశాలల తనిఖీ చేసిన డీఈవో శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని పెరుకబండ, గుండారం, పోతారం ప్రాథమిక పాఠశాలలు మరియు గుండారం ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా అధికారి (డీఈవో) శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజన పథకం అమలు, హాజరు రిజిస్టర్లు, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు, పాఠశాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులకు సూచిస్తూ, ప్రతిరోజూ విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ నమోదు చేయాలని, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, విద్యార్థులకు పంపిణీ చేసిన దుస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో సమయానికి నమోదు చేయాలని సూచించారు.

# గంజాయి అమ్ముతున్నా వ్యక్తి అరెస్ట్




**నేటి సాక్షి, కొడిమ్యాల 15.జూలై :** గంజాయి అమ్ముతున్నాడన్న తగు సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్న సమయంలో అప్పారావుపేట గ్రామ సమీపంలో గంజాయి కలిగి ఉన్న మొట్ట రమేష్. తండ్రి ఎల్లయ్య. 24 సం. కుర్మా పూడూరు గ్రామ వ్యక్తిని కొడిమ్యాల ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పట్టుకొని విచారించగా అతని వద్ద నుండి 125 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుకోవడం జరిగింది అతను ఇ గంజాయిని నాగపూర్ MH పట్టణం లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలుచేశాను. అని తెలిపగా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగినది.

# మహిళా సంఘ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘ సభ్యులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు, సిద్దిపేట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య గారి పర్యవేక్షణలో, జిల్లా మెడికల్ అధికారుల అనుమతితో ఈ కార్యక్రమం జరిగింది.ఈ రోజు మొత్తం 39 మంది సభ్యులకు బెజ్జంకి మెడికల్ ఆఫీసర్ మాధురి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, సభ్యురాళ్ల ఆరోగ్య ప్రొఫైల్స్ రూపొందించడం జరుగుతోంది. కార్యక్రమం మొత్తం మూడు రోజులపాటు కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, గ్రామ సంఘ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షురాలు, వీవోఏలు, ఎమ్మెస్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవే కొప్పుల దంపతుల లక్ష్యం



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ – స్నేహలత దంపతుల వివాహ వార్షికోత్సవంను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేడుకలకు హాజరైన మండల శాఖ అధ్యక్షులు సింహచలం జగన్ మాట్లడుతూ.. ప్రజా సేవే లక్ష్యంగా కొప్పుల దంపతులు ఆదర్శ జీవనం సాగిస్తున్నారని, రాబోయే రోజుల్లో వారి సేవలు ప్రజలకు అందేలా మళ్లీ అవకాశం రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాజుల మల్లేశం, పడిదం నారాయణ, చుంచు మల్లేశం, సీనియర్ నాయకులు పడిదం వెంకటేష్, గాదం భాస్కర్, మేరుగు జానీ, ఇప్పల రాజ్ కుమార్, యువనేత ఇప్పల నాగరాజు, చందు, మండల మహిళ అధ్యక్షురాలు బూరగడ్డ మౌనిక, గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి శేఖర్, నాయకులు దర్శనాల లచ్చయ్య, కమలాకర్, దేవేందర్, వెన్నెంక తిరుపతి, రాకేష్, సురేష్, పోశయ్య, నరయ్య, తిరుపతి, మొగిలి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..

బుధవారం 16 జూలై 2025




# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**నేటి సాక్షి - లక్షెట్టిపేట, (రేగుంట ప్రసాద్) :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమా సాగర్ రావు లబ్దిదారులకు రేషన్కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని అన్నారు. రేషన్కార్డులు లేకుండా అర్హత కలిగిన వారు మీ-సేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఒక కుటుంబానికి సంబంధించిన రేషన్కార్డులో ఉన్న వారు ప్రత్యేక కార్డు కావాలనుకుంటే ముందుగా తమ వివరాలను పాత కార్డులో తొలగించుకొని నూతన రేషన్కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జనవరి 26, 2025 నుండి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి నూతన రేషన్కార్డు కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని తెలిపారు. సంబంధిత అభ్యర్థులకు సమాచారం అందించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 2 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలో 1 వేయి 538 నూతన రేషన్కార్డులు అందించడంతో పాటు 2 వేల 84 మందిని రేషన్కార్డులలో చేర్పించి సర్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు / మున్సిపల్ సిబ్బంది విచారణ కొరకు వస్తారని, వివరాల సేకరణ అనంతరం అర్హులకు రేషన్కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. 3 నెలలు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డు దారులకు సన్నబియ్యం ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరిగిందన్నారు. ఇంకా మూడు విడతలు ఉన్నాయని, పి.వి.టి.జి., ట్రాన్స్ జెండర్లు, ఎస్.టి. అందరికీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్దిదారులు తమకు కేటాయించిన ఇండ్లను నిబంధనలకు లోబడి త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, సొంత ఇంటి స్థలం ఉండి అర్హత గల వారు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత పంపిణీ, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం/ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు రేషన్కార్డు, విద్యుత్ బిల్లు తీసుకువచ్చిన ఈ-పాస్ ద్వారా అనుసంధానం చేసినట్లయితే పథకం అమలు అవుతుంని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమానికి రావచ్చని, ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలో గ్యాస్ రాయితీ జమ చేయడం జరుగుతుందని, అర్హత కలిగి రాయితీ పొందని వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలి

## వీరనారి చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని బీసీ భవన్ లో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రజక సంఘం నాయకులు బాసాని గిరి, నల్లగంతుల నాగభూషణం మాట్లాడుతూ, భారతదేశం అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నప్పటికీ, నేటికీ అనేక గ్రామాల్లో పట్టణాలలో రజకులపై దాడులు, గ్రామబహిష్కరణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోని 17 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రజకులపై దాడుల పరంపర కొనసాగిందని అన్నారు. వెనుకబడిన మా మా రజక వృత్తి చేసుకుంటూ హాస్పటల్, ప్రైవేటు స్కూల్స్ , లాడ్జిలలో తమ యొక్క వృత్తి చేసుకుంటున్న తరుణంలో కార్పొరేట్ వ్యవస్థ ద్వారా మిషన్లో ద్వారా వృత్తి పోయే పరిస్థితి ఏర్పడిందని, అందుకు మిర్యాలగూడలో రజకులను ఆదుకోవాల్సిన బాధ్యత రజక పెద్దలపై ఉందని, ఎక్కడ రజకులకు అన్యాయం జరిగిన వారికి న్యాయం చేసేందుకు పోరాటం చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీలకు, గ్రూపులకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాటాలు చేసి విజయం సాధించాలని కోరారు. రజక మహిళలు తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా, రజకుల సమస్యల పరిష్కారానికి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అతి త్వరలోనే జిల్లాల్లోపర్యటించి రజకులు ఎదుర్కొన్న సమస్యలు తెలుసుకొని, రజక సంఘం బలోపేతానికి కృషి చేయటం జరుగుతుందని తెలిపారు. మిర్యాలగూడ పట్టణ కమిటీ రద్దు కావడంతో కొత్త కమిటీని ఎన్నుకోవటానికి అందరూ సహకరించి ఆగస్టు 05వ తేదీన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రజకులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దుర్గయ్య, జంజరాల నాగరాజు, ఖమ్మంపాటీ సైదులు యాదగిరి, భీమరాజు, నారాయణ తుకారం, నేరెళ్ల శేఖర్, నగేష్, నేరెళ్ల రవి, రాములు, బిక్షం, రజక సోదరులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# గిరిజన సంప్రదాయాలతో ఘనంగా "సీత్లా భవాని" పండుగ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** గిరిజనుల కట్టు, బొట్టు వేషధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయి. ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత. అలాగే పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుంది.ప్రతి సంవత్సరం పెద్ద పుసల కార్తె మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా "సీత్లా పండుగను" జరుపుకోవడం ఆనవాయితి. ఈ పండుగను మంగళవారం నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండాలో గ్రామస్తులు కలసికట్టుగా ఘనంగా నిర్వహించుకున్నారు. గిరిజనులకు తాము జరుపుకునే పండగల్లో మొదటి పండుగా సీత్లా పండుగ కావడం విశేషం.పండుగ కదాంశం : పూర్వం గిరిజనులు ఎక్కువ సంఖ్యలో పశుసంపదను కలిగి ఉండి వ్యవసాయమే జీవన ఆధారంగా జీవించే వారు. అందుకే వారు పశువులను ఊరికి పచ్చగా ఉండే దూర ప్రాంతాలకు మేకలను, గొర్రెలను తీసుకెళ్లి ఆయా ప్రాంతాలలో గూడెం లను ఏర్పాటు చేసుకొని జీవనం సాగించే వారు.వాతావరణంలో వచ్చిన భారీ మార్పుల వల్ల పచ్చగా ఉండాల్సిన ప్రాంతాలు ఒక్కసారిగా మార్పు సంతరించుకోవడంతో పశుసంపదకు వివిధ రోగాలు వచ్చేవి.ఇలా రోగాల బారిన పడి పశుసంపద రోజురోజుకీ తగ్గిపోవడంతో తండా వాసులు తల్లడిల్లిపోతున్న నేపథ్యంలో ఒక రోజు రాత్రి తండా పెద్ద కు ఏడుగురు దేవతలు కలలోకి వచ్చారు. ఆ ఏడుగురి దేవతలలో చిన్నదైనా సీత్ల భవాని ప్రత్యేకంగా కలలో కి వచ్చి తనను ప్రత్యేకించి పూజించి జంతు బలి చేస్తే రోగాల బారిన పడి చనిపోతున్న పశుసంపదను కాపాడుతానని చెప్పి అదృశ్యమయ్యింది. మరునాడు ఆ తండా పెద్ద తండాలోని ప్రజలందరినీ ఒక దగ్గర కూర్చోబెట్టి తన కలలో వచ్చి సీత్ల భవాని వచ్చి చెప్పిన వృత్తాంతాన్ని ప్రజలకు వివరించారు. ఈ విధంగా సీత్ల పండుగా ప్రాచుర్యంలోకి వచ్చింది."సప్త మాతృకల ఆరాధనే సీత్ల పండుగా" వివిధ రోగాల బారినపడి చనిపోతున్న పశుసంపదను కాపాడాలని కోరుతూ గిరిజనులు సప్త మాతృకలు అయిన (ఏడుగురు దేవతలు) మేరామా, తొల్జా, మంత్రాల్, కంకాళీ, హింగ్లా, ద్వాళ్లాగర్, సీత్ల భవానిలను (దేవతలను) పూజించుటయే సీత్ల పండుగ. "సీత్ల పండగ విధానం" పెద్ద పూసల కార్తెలో మొదటి మంగళవారం జరుపుకునే ఈ పండుగా గిరిజనుల ఇండ్లలో కాకుండా తండాకు సమీపంలో ఓ ప్రత్యేక మందిరాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ మందిరంలో ఏడుగురు దేవతా మూర్తుల విగ్రహాలను (రాళ్లను)ఎత్తుల వారిగా ఒక వరుస క్రమంలో పేరుస్తారు. దేవతా విగ్రహాలకు ఎదురుగా లుంకడియా విగ్రహాన్ని ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు. కన్నెపిల్లలచే దేవతలకు నైవేద్యం : సీత్ల భవాని విగ్రహాలకు జాజి రంగు పూసి మామిడి తోరణాలను దేవతా మూర్తుల చుట్టూ కట్టి అందంగా అలంకరిస్తారు. పండుగకు ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధాన్యాలు నానబెట్టి మరుసటి రోజు పండుగ రోజు వండుతారు. దీనిని ఘుగ్రీ అని,వాసిడో అని అంటారు. వండిన ఆ పదార్థాన్ని ముందుగా పెళ్లికాని యువతుల చేత దేవతలకు నైవేద్యంగా చెల్లిస్తారు. అనంతరం గిరిజన యువతి యువకులు, వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున మేళతాళాలతో గిరిజన వేషధారణలతో దేవాలయానికి గొర్రెపోతులను దేవతలకు బలి ఇవ్వడం కోసం తీసుకొస్తారు.సీత్ల మాతలకు గిరిజనులు వారివారి ఇంటి వండుకొని తీసుకొచ్చిన లాప్షి (పాయసం)ని పూజలో ఉంచి గొర్రె పోతులపై నీళ్లు పోసి జడిపి ఇప్పిస్తారు. అనంతరం ఆ గొర్రెపోతులను భవానీల ముందు బలి ఇస్తారు.బలి అనంతరం గొర్రెపోతుల పొట్టలోని పేగులను బయటకు తీసిఏడుగురు భవానీల ప్రతిమల నుంచి లుంకడియా ప్రతిమ వరకు నేలపై పరుస్తారు. అనంతరం యువతులు చెంబులలోతెచ్చిన నీటితో ఏడుగురు ప్రతిమల తో పాటు లుం కడియా ప్రతిమను కూడా జలాభిషేకం చేస్తారు.అనంతరం గొర్రెపోతుల పొట్ట పేగులను ప్రతిమల ముందు పేరుస్తారు. ఆపేగుల పైనుండి పశువులు, గొర్రెలు, మేకలను దాటిస్తారు. ఇలా దాటించడం వలన ఈ పండుగకు దాటుడు పండుగా అని పేరువచ్చింది.ఇలా చేయడం వల్ల పశు సంపదకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ ఏడుగురు దేవతలు కాపాడుతాయని లిగిరిజన ప్రజలు ప్రగాఢ విశ్వాసం కలిగివుంటారని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్కచర్ల మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, మాజీ ఎంపీటీసీ కుర్ర కాంతి, గ్రామ పెద్దలు స్వామి, శ్రీను, రవి, రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ద్రవ యూరియాతో దిగుబడులు పెంపు

## ఇఫ్కో అధికారులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని దాచారం రైతు వేదికలో మంగళవారం ఇఫ్కో సంస్థ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డిఏపి వాడకంపై మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్కో సిద్దిపేట ఏరియా మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏఈఓ విజయ్ మాట్లాడుతూ, సాధారణ యూరియా, డిఏపి మొక్కలకు పూర్తిగా ఉపయోగపడకపోవడం, మిగిలిన భాగం నేల, వాతావరణ కాలుష్యానికి కారణవవుతున్నందున కేంద్ర ప్రభుత్వం ద్రవరూపంలో ఉన్న నానో యూరియా, నానో డిఏపిని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 500 మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్ ఒక యూరియా బ్యాగ్కు సమానమని, దీని ధర రూ.225 మాత్రమేనని పేర్కొన్నారు. నానో యూరియాను మొక్కలపై నేరుగా పిచికారీ చేయడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి, పంటల ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుందని వివరించారు. ఈ సదస్సులో పలువురు రైతులు, అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే బెజ్జంకి మండలంలో కొంతమంది రైతులు నానో యూరియా వినియోగం ప్రారంభించారని తెలిపారు. అనంతరం డ్రోన్ ద్వారా నానో యూరియాని గాజే శ్రీనివాస్ పత్తి పంటలో పిచికారీ చేసి డెమో నిర్వహించడం జరిగింది.

# మానాల సౌది సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా తిక్క భూమయ్య



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా. రుద్రంగి మండలం మానాల గ్రామంలో మంగళవారం సౌదీ సంఘం నూతన కార్యవర్గాన్ని మానాల సౌదీ సంఘ సభ్యుల ఆధ్వర్యంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా తిక్క భూమన్న, ఉపా అధ్యక్షుడిగా చెదలు నవీన్, క్యాషియర్ గా దాసరి అశోక్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపా అధ్యక్షులు మాట్లాడుతూ.. మానాల సౌదీ సంఘ అభి వృద్ధికి, గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని, అందరూ సహకరిం చాలని కోరారు. తమకు బాధ్యతలు ఇచ్చేందుకు కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మానాల సౌదీ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమం




**నేటి సాక్షి,వేమనపల్లి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్ అన్నారు.మంగళవారం ఎంపిడిఓ కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలసి నీల్వాయి గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు.వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు.ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో మధుకర్,గాలి మధు,కార్యదర్శి అశోక్,టీఏ కృష్ణ మోహన్,ఎఫ్ఎ కిశన్,అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, డీసీఎం ల లొంగుబాటు



**నేటి సాక్షి, కోటపల్లి:** నిషేధిత సి పీ ఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు సీనియర్ అజ్ఞాత నాయకులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని కోటపల్లి మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఆత్రం లచ్చన్న మరియు అతని భార్య లొంగిపోయారు. ఇతను 1983 సంవత్సరంలో సి పీ ఐ(ఎం ఎల్) పి డబ్లు లో దళ సభ్యుని చేరి చెన్నూర్ దళం లో పనిచేశాడు. 1988 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతిపొంది సిర్పూర్ దళానికి డిప్యూటీ కమాండర్ గా పనిచేశాడు. 1989 సంవత్సరంలో చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ని వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పార్టీ అతడిని 1995 వ సంవత్సరంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేసి పట్టణ ప్రాంతానికి పార్టీ పని నిమిత్తం పంపించారు. 2002 సంవత్సరంలో డీ సి ఎం గా పదోన్నతి పొంది తిరిగి డీ కే ఎస్ జెడ్ సీ లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యాడు. 2007 సంవత్సరంలో పార్టీ అతడిని నార్త్ బస్తర్ డీ వీ సి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి ఇంచార్జ్ గా నియమించింది. 2023 సంవత్సరంలో ఇతనికి డీ కే ఎస్ జెడ్ సీ ఎం గా పదోన్నతి లభించింది. లొంగిపోయేంతవరకు లచ్చన్న అక్కడే పనిచేస్తున్నాడు. ఆత్రం లచ్చన్న పై తెలంగాణ లోని వివిధ జిల్లాలలో 35 కేసులు నమోదచేబడ్డాయి. రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన ప్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నీవిధాల తోడ్పాటును అందిస్తుంది. కొంతమంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుంది. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన వోరగంటి ఆనంద్ మరియు భారతి



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ మరియు భారతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తదుపరి ఆయన విలేకరుల సమావేశంలో ఆహార భద్రత చట్టం పట్ల అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. వీరాపూర్, బెజ్జంకి అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే అవగాహన లేదన్నారు. ఈ రెండు అంగన్వాడి కేంద్రాల్లో చంటిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందించే గుడ్లు 50 గ్రాములు ఉండాలని కానీ 27 గ్రాములే ఉన్నాయని, సరైన పరిమాణం లేకుండా సుమారు 30 నుంచి 40 శాతం గుడ్లు చాలా చిన్నవిగా ఉండటం పట్ల అసహనాన్ని వ్యక్తం చేసి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి గుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పట్ల చర్యలు తీసుకోవడంతో పాటు రికవరీ చేసి కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టి తిరిగి మంచి గుడ్లను సప్లై చేసేవిధంగా చర్యలు తీసుకొని కమీషన్ కార్యాలయానికి వివేదికను అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా బెజ్జంకి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇంటికి పాలు,గుడ్లు అందిస్తున్నారు తప్ప భోజనాన్ని వండి అందించడం లేదు అని గమనించడం జరిగింది. పిల్లలు ఉండే పరిసర ప్రాంతంలో శుభ్రత లేకపోవడాన్ని గమనించడం జరిగిందన్నారు. వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకొని విధుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని,అక్కడ పిల్లలకు అందించే బోజన వసతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కానీ అక్కడ పిల్లలకు ఇబ్బందులు తలెత్తితే పిర్యాదులు చెయ్యడానికి పిర్యాదుల పెట్టే లేకపోవడం అధికారుల ఫోన్ నంబర్లు లేకపోవడాన్ని గమనించామని, అదేవిధంగా బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. ఈ మండలంలో గర్భిణీ స్త్రీలకు,మరియు డెలివరీ అయిన స్త్రీలకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు, జన్మించిన పిల్లలు ఆరోగ్య కరంగా జన్మిస్తున్నారా లేదా అని డాక్టర్ గారితో మాట్లాడడం జరిగిందన్నారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనికి చేసి పిల్లలతో మాట్లాడడం జరిగిందన్నారు, రికార్డులు పరిశీలించి పిల్లల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది, రక్త హినతతో బాధపడుతున్నట్లు ఆస్పత్రి రికార్డులు ద్వారా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ చంద్ర శేఖర్, మండల విద్యాధికారి మహతి లక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


# మీకు హెలికాప్టర్లు,మాకు బురద రోడ్లా?

- ఎమ్మెల్యే హరీష్ బాబు సోయి లేదా? అద్దం లాంటి రోడ్లు ఏవి?
- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 15 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడడం మాని,బయటకొచ్చి ప్రజల పరిస్థితులు చూడాలని,వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణాన్ని ఆనుకొని ఉన్న తుంగమడుగు గ్రామానికి ఇప్పటికీ రోడ్డు లేదని,ప్రజలు, మహిళలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగా లేకపోవడంతో అంబులెన్స్ కూడా రావడం లేదని,గత పాలకులు కొబ్బరి కాయలు కొట్టి,శంకుస్థాపన చేసి ఓట్లు వేయించు కున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కూడా గెలిచిన తర్వాత అద్దం లాంటి రోడ్లు వేయిస్తానని చెప్పి,అపుడు గ్రామంలో అడుగు కూడా పెట్టడం లేదన్నారు. ఎమ్మెల్యేకు ఎందుకు సోయి లేదని ప్రశ్నించారు. కేవలం హైదరాబాద్ నుండి రామోజీ ఫిల్మ్ సిటీకి 40 కిలోమీటర్ల ప్రయాణానికి హెలికాప్టర్ వాడుతున్న రోడ్లు భవనాల శాఖ మంత్రికి, ప్రజల నివసించే గ్రామాల్లో రోడ్లు వేయించాలని తెలియదా? మీకు హెలికాప్టర్లు పేదలకు బురద రోడ్లా? ఇదేనా మీ ప్రజా పాలన అంటూ ధ్వజమెత్తారు. సాయంత్రం ప్రజలు గ్రామానికి నడిచి వెళ్లే క్రమంలో ఆకతాయిలు రోడ్డు పైనే మద్యం సేవిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని, పోలీసులు పెట్రోలింగ్ ఎందుకు చేయడంలేదని నిలదీశారు. గతంలో గ్రామంలో దొంగతనం కేసులు కూడా నమోదయ్యాయని, అయినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైం రేటు పెరిగిందని గుర్తు చేశారు. తుంగమడుగు గ్రామంలో కూడా దిశ,సమత వంటి ఘటనలు జరగవని హోం మంత్రి గ్యారంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. పోలీసులు ఆకతాయిలపై చర్యలు తీసుకోవడం లేదు కానీ, రోడ్డు కావాలని ధర్నా చేస్తే 30 యాక్ట్ అమలులో ఉంది,కేసులు పెడతామని ప్రజలను బెదిరించడం దారుణమన్నారు. రోజూ యంగ్ ఇండియా స్కూల్స్ అని చెప్పే రేవంత్ రెడ్డి ఒక్క రోజైనా ఒక్క పాఠశాలనైనా సందర్శించారా అని అడిగారు. తుంగమడుగు గ్రామంలోని ఏకోపాధ్యాయ పాఠశాలను సందర్శించారు. పిల్లలతో మాట్లాడారు. 3వ తరగతి చదివే పిల్లలు ఒకటో తరగతి పుస్తకం కూడా చదవకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఇప్పటి వరకు పుస్తకాలు రాలేదని,పాఠశాల ప్రాంగణంలో దుర్గంధం, ఎలాంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ఈ స్కూలును సందర్శించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో పేదల ఇళ్లను పరిశీలించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు రాక పోవడంపై, అసహనం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే కమీషన్ల పార్టీ అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తుంగమడుగు గ్రామస్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి స్నేహలత దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గాలిపెల్లి. మహేష్ అధ్వర్యంలో నిర్మల హృదయులు,పుణ్య దంపతులు,నిరంతర శ్రామికులు శ్రీమతి, కొప్పుల స్నేహలత- ఈశ్వర్ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింధి. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పొన్నం. సత్తన్న గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కట్ట. రాజేందర్,మాజీ .మండల అధ్యక్షులు. సిరినేని. మల్లేశం, మాజి సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు మూల. సుమలత-శ్రీనివాస్ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్. రహామాన్,మాజి పట్టణ అధ్యక్షుడు దసర్తి. పూర్ణచందర్, సంఘవేణి. సంజీవ్ కుమార్, మాజీ ఉ పసర్పంచ్. అప్సర్ మాజి. సర్పంచ్ .దొరగండ్ల. జగన్, మాజి సర్పంచ్ చెన్నమల్ల. దివ్య-ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ ఉరిమట్ల. లక్ష్మి-బుచ్చన్న, విద్యార్థి మండల విభాగం అధ్యక్షులు గరిసె కాంతయ్య, మాజీ సర్పంచ్ మంత్రి. రమేష్, వెల్గొండ గ్రామ శాఖ అధ్యక్షులు పాదం సత్తన్న,మహిళా మాజీ అధ్యక్షురాలు నన్నెపు విజయలక్ష్మి, తూటిచెర్ల .నరేష్, సుమన్, ప్రశాంత్, పోసన్న, మల్లయ్య, బిజిగిరి, జువ్వాడి. వేణురావు, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి. రాజయ్య,వార్డు సభ్యులు పొన్నం. శంకర్,చెట్ పెల్లి. ప్రభాకర్ ,తుటిచెర్ల. శంకర్ ,బిసగోని. తిరుపతి, పరమల్ల. కొమురయ్య, నక్క. గంగారామ్, జక్కుల.. రాజన్న, కేతి. లచ్చన్న, ఎం. శంకరయ్య, ఎం. మల్లేశం. సత్తన్న తధితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# దళిత నేత దారుణ హత్య

## అనిల్ మృతుతో మండలంలో విషాదం



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా. కొల్చారం మండలం :** "కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మరెల్లి అనిల్ (35) ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపిన సంఘటన జిల్లాలో సంచలనంగా మారింది. ఒక పథకం ప్రకారం రెక్కీ నిర్వహించి రెండు కార్లలో హైదరాబాద్ నుంచి వెంబడించి, ముందు వేసుకున్న పథకం ప్రకారం వరిగుంతం విద్యుత్ ఉప కేంద్రం వద్ద కారు అడ్డుగా పెట్టి అనిల్ ప్రయాణిస్తున్న మెర్సిడెస్ బెంజ్ కారును ఆపి, అనిల్ పై ఐదు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సీసీటీవీ రికార్డులలో తెలుస్తుంది. మృతుడు అనిల్ కుడి చేతి పై హైదరాబాద్ కు చెందిన ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ యజమానికి సంబంధించిన ఫోన్ నెంబర్ ఉన్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్ నానక్ రామ్ గూడలోని ఆరు గుంటల భూమికి సంబంధించి నిర్మాణ సంస్థ యజమానికి అనిల్ కు మధ్య వివాదాలు ఉన్నట్లు సమాచారం. ఆ వివాదాల కారణంగానే అనిల్ ను చంపారా అన్న అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అనిల్ మృతి చెందినప్పుడు నడిపిస్తున్న మెర్సిడెస్ బెంజ్ కారు కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యే బంధువుల పేర ఉన్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే బంధువుల వద్ద సైతం అనిల్ పెద్ద మొత్తంలో డబ్బులు అప్పుగా తీసుకున్నట్లు తెలుస్తుంది."

# ప్రత్యేక భద్రత కల్పించాలి

## డిసిపి సునీత రెడ్డి & ఏసిపి జానకి రెడ్డి బాలాపూర్ సిఐ కి సన్మానం




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వర నియోజకవర్గంలో డీసీపీ సునీత రెడ్డి ని ఏసిపి జానకి రెడ్డిని బాలాపూర్ సిఐ సుధాకర్ ని ఘనంగా శాలువతో సన్మానం చేయడం జరిగింది గురువారం 17 జులై 2025 బాలాపూర్ మండలం మరియు బాలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిర్వహించే బోనాల సందర్భంగా సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీ బోర రవి మాదిగ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ అన్న మహిళా నాయకురాలు జై ఇంద్ర ఆనంద్ పట్వారి కృష్ణ యాదవ్ పాల్గొనడం జరిగింది

# డబ్బులు ఇవ్వకపోతే చావే దిక్కు

## జూబ్లీహిల్స్‌లో వోర్సు ముత్యాలు ఆవేదన



**నేటి సాక్షి ప్రతినిధి హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఫినిక్స్ సంస్థలో గతంలో పనిచేసిన ఓర్సు ముత్యాలు అనే కార్మికుడు, తనకు రావలసిన జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నాడు. కంపెనీలో కంప్రెసర్లు నడిపే పని చేసిన ముత్యాలు, తన సేవలకు గాను రూ. 15 లక్షల వరకూ రావాల్సిన మొత్తాన్ని సందీప్ రెడ్డి ఇప్పటికీ చెల్లించలే దని ఆవేదన వ్యక్తం చేశాడు. డబ్బులు అడిగినప్పుడల్లా తక్కువ చేయి చూపుతూ, పలుమా ర్లు నెత్తిన వేళ్ళేసినట్లు ముత్యాలు తెలిపాడు. 2025 ఫిబ్రవరి 10న ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్ప టికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపాడు. తీవ్ర గాయాల పాలైన సహోద్యోగికి చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయలు కూడా తన వంతుగా ఖర్చు పెట్టానని,ఆ మొత్తాన్ని కూడా సందీప్ తిరిగి ఇవ్వలేదని ఆరోపించాడు. అంతేకాక, 2021 ఫిబ్రవరి 15న ఇచ్చిన చెక్కు బౌన్స్ అయినట్లు సమాచారం. ముత్యాలు మానసికంగా ఆందోళనకు లోనవుతూ డబ్బులు రాకపోతే బతకడం ఎందుకంటూ జీవితంపై విరక్తి వ్యక్తం చేస్తున్నాడని తెలిసింది.

# విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి



**నేటి సాక్షి చిలుకూరు .మండల :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం. జెర్రిపోతుల గూడెం గ్రామంలో విద్యుత్ షాక్ తో యువ రైతు గోవర్ధన్ పోలం పనుల నిమిత్తం వ్యవసాయ మోటార్కు కరెంటు ఫీట్ చేస్తుండగా షాక్ గోవర్ధన్ అక్కడికక్కడే మృతి పోలీస్ లకు సమాచారం ఇచ్చిన స్థానికులు పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ఆస్పత్రికి తరలింపు